నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
సోమవారం 31 మార్చి 2025 | పేజీలు 8



శ్రీ హరిహర క్షేత్రంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మి పద్మావతి శ్రీ విశ్వా వసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు వేద ఆశీర్వచనం అందజేశారు.

## 'శ్రీ విశ్వావసు' నామ సంవత్సరంలో

# జిల్లా ప్రగతికి నాంధి పలకాలి

- ప్రజలందరి జీవితాల్లో సంతోషం నింపాలి
- సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రం ప్రగతి పథం
- ఉగాది ఉత్సవాల్లో మంత్రి స్వామి, ఎంపి మాగుంట, ఎమ్మెల్యే బీఎన్, మేయర్, అధికారులు
- వేద పండితులు శ్రీ మఠంపల్లి దక్షిణామూర్తి ఉగాది పంచాంగ శ్రవణం
- వివిధ రంగాల ప్రతిభావంతులకు ఉగాది పురస్కారాలు ప్రదానం



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో స్వస్తిశ్రీ శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది సర్వతోముఖాభివృద్ధికి నాంధి పలకాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఆదివారం ఒంగోలులోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మండపం నందు నిర్వహించబడిన స్వస్తిశ్రీ 'శ్రీ విశ్వావసు' నామ సంవత్సర ఉగాది ఉత్సవాలను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్



స్వామి, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, సంతనూతల పాడు శాసన సభ్యులు బి.ఎన్ విజయకుమార్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణలతో కలసి జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా ప్రజలకు శ్రీ విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది సర్వతోముఖాభివృద్ధికి నాంధి పలకాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంప్రదాయాలను, సంస్కృతులను మరచిపోరాదన్న ఉద్దేశంతో వాటిని కొనసాగించాలన్న ఆకాంక్షతో ఈ కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా

మిగతా 3లో



## ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్, జిల్లా కలెక్టర్ ఏ.అన్సారియా, ఎస్పీ ఏఆర్ దామోదర్ పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు. ఎంతో పవిత్రమైన రంజాన్ మాసం అంతా నియమనిష్ఠలతో, కఠోరమైన ఉపవాసాలతో, దైవ ప్రార్థనలతో గడపి, పేద వారికి సాయం చేస్తూ భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారన్నారు. త్యాగం, సేవానిరతి, పవిత్రతలకు ప్రతీకైన రంజాన్ పర్వదినం ఘనంగా జరుపుకోవాలని సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. దైవ చింతన, భక్తి శ్రద్ధలతో కఠిన ఉపవాస దీక్షలు ఆచరిస్తూ ముస్లిం సోదరులు తమ ఇష్టదైవాన్ని కొలవడం ఆదర్శప్రాయమన్నారు. అల్లాహ్ కృపా కటాక్షాలతో ఈ రంజాన్ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని కోరారు.





# పేదలకు ఆర్థిక భరోసా కల్పించేందుకే సీఎంఆర్ఎఫ్

### 43 మందికి 23 లక్షల చెక్కులు అందించిన ఎమ్మెల్యే ఏలూరి

### గత వైసిపి ప్రభుత్వంలో సిఎంఆర్ఎఫ్ నిర్వీర్యం: ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

పర్చూరు, మేజర్‌న్యూస్: ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సిఫారసు మేరకు అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన పలువురికి సీఎం సహాయనిధి నుంచి సీఎంఆర్ చెక్కులను అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నియోజకవర్గంలోని అర్హులైన పేదలకు 43 మందికి 22,82,304 చెక్కులను అందించినట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పర్చూరు నియోజకవర్గంలోని ముఖ్య మంత్రి సహాయ నిధి 317 మందికి 3,60,22,467 రూపాయలు అందించినట్లు వెల్లడించారు. గతం వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాలు ఎన్నో వేల కోట్ల రూపాయలు పేదలకు ఉచితంగా ఇస్తున్నామని గొప్పలు చెప్పి పేదలకు ఉపయోగపడే సీఎం సహాయ నిధిని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. కనీసం వైకాపా సానుభూతిపరులకు కూడా

మిగతా 3లో

# జిల్లా అభివృద్ధికి నిర్విరామంగా శ్రమించాలి

### ప్రజల జీవితాల్లో ఉగాది వెలుగులు నింపాలి

### బాపట్ల కలెక్టరేట్‌లో జరిగిన ఉగాది పంచాంగ శ్రవణంలో కలెక్టర్ జె.వెంకటమురళి, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, ఇతర అధికారులు

బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టరేట్‌లో ఉగాది పంచాంగ శ్రవణం డిఆర్ఓ గంగాధర్ గౌడ్, ఆర్డిఓ గ్లోరియా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ విశ్వావసు నామ తెలుగు సంవత్సర ఉగాది పండుగ జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగు నివ్వాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. ఆదివారం, జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురు ఎపిహెచ్ ఆర్‌డి సమావేశ మందిరంలో ఉగాది ఉత్సవాలు జరిగాయి. జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి శ్రీ వేంకటేశ్వర స్వామి చిత్రపటానికి పూజచేసి, జ్యోతి వెలిగించి పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వేద పండితులు జిల్లా కలెక్టర్, బాపట్ల



శాసనసభ్యులు, బాపట్ల ఎమ్మెల్సీ, జిల్లా సంయుక్త కలెక్టర్‌లను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కార్యక్రమానికి విచ్చేసిన అధికారులకు ప్రజాప్రతినిధులకు, జిల్లా ప్రజలకు శ్రీ విశ్వావసు నామ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఇంత చక్కగా ఏర్పాటు చేసిన డిఆర్ఓ, బాపట్ల ఆర్డిఓలను అభినందించారు. కార్యక్రమానికి హాజరైన అగ్రికల్చర్ కాలేజీ, ఫుడ్ సైన్స్ కాలేజీ, ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్ నుంచి వచ్చిన విద్యార్థినులు అందరికీ ఆశీస్సులు, శుభాకాంక్షలు

మిగతా 3లో



## సీతారామ వసంత కల్యాణ మహోత్సవానికి శ్రీకారం

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం చెరుకుపల్లి వారి ఆధ్వర్యంలో శ్రీ సీతారామ వసంత నవరాత్రి కళ్యాణ మహోత్సవం తెలుగు సంవత్సరాది ఉగాది నుండి వచ్చేనెల శ్రీరామనవమి వరకు ఆర్యవైశ్య యువజన సంఘం కళ్యాణ మండపం నందు శ్రీ సీతారామ కళ్యాణం వేడుకలు జరుగుతాయని చెరుకుపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు విస్సం శెట్టి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ నేరేళ్ల కాశి దంపతుల కుమారుడు నేరేళ్ల వెంకట నాగ ఫణీంద్ర, రుక్మిణి కళ్యాణి దంప తులు చేత గణపతి పూజ, కలశ స్థాపన, వసంత నవరాత్రుల పూజలు జరుగుతాయని ఆయన తెలి పారు. వారి సహాయ సహకారాలతో శ్రీ సీతారామ వసంత నవరాత్రి కళ్యాణం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కపల వాయి శ్రీనివాసరావు, కోశాధికారి గొడవర్తి ఆంజనే యులు ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నేడు బలిజేపల్లిలో ఉచిత వైద్యశిబిరం

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: డొనేట్ ఫర్ పూర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వేమూరు మండలం బలిజేపల్లి గ్రామంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షులు బివిల్ రాకేష్ ఆదివారం తెలిపారు.ఈ సందర్భం గా అయన మాట్లాడుతూ స్థానిక ఎంపీపీ ఎలిమెంటరీ పాఠశాల ఆవరణలో ఉదయం గం 9 ల నుండి మధ్యాహ్నం గం 2 ల వరకు శిబిరం జరుగుతుంద న్నారు.శిబిరంలో గుంటూరుకు చెందిన ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్స్ బృందం వైద్య సేవలు అందిస్తారని తెలిపారు .మెదడు,నరములు, వెన్నెముక సంబంధిత వ్యాధులకు న్యూరాలజిస్ట్ డాక్టర్ పవన్ బడుగు, గుండె సంబంధిత వ్యాధులకు కార్డియాలజిస్ట్ డాక్టర్ తేజస్విని జల్లేపల్లి, షుగర్,బీపీ తదితర రుగ్మతలకు,జనరల్ ఫిజీషియన్ డాక్టర్ అచింశెట్టి అన్వేష్, ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధులకు పల్మనాలజిస్ట్ డాక్టర్ సాయి రాజశేఖర్ కాసుల వైద్య సేవలు అందిస్తారన్నారు.రోగులకు ఉచితంగా ఈసీజీ,రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తారని తెలిపారు.బలిజేపల్లి పరిసర గ్రామాల ప్రజలు శిబిరం నందు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## గ్రామదేవత శ్రీ దండీ పార్వతి అమ్మవారి బ్రహ్మోత్సవం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన భట్టిప్రోలు లో కొలువై యున్న గ్రామ దేవత శ్రీదండీ పార్వతి అమ్మవారి గ్రామోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.స్థానిక శ్రీ దండి పార్వతి అమ్మవారి సేవ గౌడ సంఘం ఆధ్వర్యంలో మధ్యా హ్నం మూడు గంటల నుండి అమ్మవారిని ప్రత్యేక పల్లకిలో ప్రతిష్టించి కనక తప్పెట్లు,మేళ తాళాలు, బాణసంచా లతో అమ్మవారి గ్రామోత్సవంను ప్రారం భించారు.తెల్లవారులు గ్రామంలో వీధి వీధి న గ్రామో త్సవం నిర్వహించారు.భక్తులు అమ్మవారికి పూలు పండ్లు,టెంకాయలు,హారతులు సమర్పించి వారి,వారి మొక్కుబడులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు ఏమి నేని శ్రీనివా సరావు,ఆరేపల్లి సుబ్బారావు,యార్లగడ్డ పాండు రంగారావు,ఆరేపల్లి మణికంత,ఆరేపల్లి సాయి బాబా, ఆరేపల్లి శంకర్,తదితర గౌడ సంఘం నాయ కులు యువత అమ్మవారి గ్రామోత్సవం లో పాల్గొన్నారు.

# అద్దంకి మేజరు కాలువ పూడికతీత, చిల్లచెట్ల తొలగింపు



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మేజరు కాలువలో పూడికతీత, చిల్లచెట్ల తొలగింపు పనులు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఎన్నెస్పీ కాలువల నిర్వహణను గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం నీటిసంఘాల పాలకమండళ్లకు ఎన్నికలు నిర్వహించి, నిధులు కేటాయించింది. ఆ మేరకు ఆదివారం ఉదయం ఎన్నెస్పీ డీఈ కె.రామకృష్ణ, ఏఈ సునీల్, నీటిపంపిణీ సంస్థ చైర్మన్ బండారుపల్లి శ్రీనివాసరావు పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. డి ఈ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల నిధి రూ. రెండు కోట్ల వ్యయంతో అద్దంకి, పర్చూరు నియోజకవర్గాల్లోని కాలువ మరమ్మతులకు కేటాయించారు. పర్చూరు నియోజకవర్గం లోని కోనంకి సబ్ డివిజన్ కింద మూడు కాలువల మరమ్మతులకు రూ. 25 లక్షలు, అద్దంకి సబ్ డివిజన్ పరిధిలోని తొమ్మిది పనులకురూ.1.75 కోట్లు వెరసి 2 కోట్లు కేటాయించారు. ఆయా నిధులతో తక్షణం మరమ్మతులు పనులు జరిపిస్తున్నారు. ఇందులో భాగంగా అద్దంకి మేజరు కాలువ పరిధిలోని ధర్మవరం 0/0 నుంచి బొమ్మనంపాడు 18/0 కి.మీ. వరకు 22 లక్షలతో పనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.

# మూలికా వైద్య నారాయణుడు ఎస్.శ్రీనివాసులుకు సన్మానం



బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల బావపూరి సీనియర్ సిటిజన్స్, సాహితీ భారతి ఆధ్వర్యంలో ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ ఎస్ శ్రీనివాసులును ఘనంగా సన్మానించారు. శ్రీ విశ్వాసు ఉగాది కార్యక్ర మాన్ని పురస్కరించుకొని డాక్టర్ శ్రీనివాసు ను పలువురు సీనియర్ సిటిజన్స్ సన్మానం చేసి ప్రసంగిం చారు. బాప ట్ల జిల్లా సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు జీవి బ్రహ్మం, పట్టణ అధ్యక్షులు కె శ్రీహరి రావు, కార్యదర్శి జెవి కృష్ణారావు. కోశాధికారి బోలగాని వెంకటేశ్వర్లు. సాహితీ భారతీ అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ, ఉపాధ్య క్షులు మర్రి మాలాద్రి రావు, సహాయ కార్యదర్శి బొడ్డు పల్లి శ్రీరామచంద్రమూర్తి, జీవి సుబ్రహ్మణ్యం, బందా బాబు, కామరాజు కాళిదాసు, బొలగాని విజయ లక్ష్మి తదితరులు డాక్టర్ శ్రీనివాసులు కనిపెట్టిన కొత్త మూలికా వైద్యం గురించి వివరించారు. డాక్టర్ శ్రీని వాసు మాట్లాడుతూ చావు బతుకుల్లో ఉన్న ఎందరో పేద వారికి వైద్య సేవలందించి వారి జీవితాలను మెరుగు పరిచానని పేర్కొన్నారు. క్యాన్సర్ వ్యాధికి తగిన ఆయు ర్వేద మందును కనుగొని చావు బతుకుల్లో ఉన్న ఓ వ్యక్తికి అందించి బతికించానని అన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజన్స్ , సాహితీభారతి సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామంలోని దేవాలయాల్లో పంచాంగ శ్రవణం



చెరుకుపల్లి, మేజర్ న్యూస్: తెలుగు వారి కొత్త సంవత్సరాది ఉగాది సందర్భంగా స్థానిక గ్రామం లోని గ్రామదేవత పోలేరమ్మ తల్లి, శివాలయంలో, చెన్నకేశవ స్వామి, శిరిడి సాయిబాబా, భద్రావతి భావనా ఋషి, వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయాల్లో ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిరిడి సాయిబాబా ఆలయ అధ్యక్షులు రావూరి ఆంజనేయులు, దివి రాంబాబు, విస్సం శెట్టి శ్రీనివాసరావు, నరాలశెట్టి వెంకటేశ్వరరావు, సొంటి కోటయ్య, నాగుల నరేంద్ర, నాగుల పున్నారావు, తదితరులు పాల్గొన్నారు.

# 'వారాహి' దంత వైద్యశాల ప్రారంభం



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణము లో డాక్టర్: బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద అత్యాధునిక సదుపాయాలతో "వారాహి" దంతవైద్యశాల ప్రారంభో త్సవం ఆదివారం జరిగింది. అద్దంకి మాజీ సర్పంచ్ చెన్ను పల్లి వెంకటేశ్వర్లు కుమార్తె లు, డా: చెన్నుపల్లి భావనా ప్రియదర్శిని బి.డి.యస్, రూట్ కెనాల్ స్పెషలిస్టుగా , డా: చెన్నుపల్లి యామిని క్రిష్ణ ప్రియాంక యం.డి.యస్ పూర్తిచేసి,చిన్నపిల్లలకు స్పెషలిస్టుగా గోల్డ్ మెడల్ అందుకొని, లండన్ లో పబ్లిక్ హెల్త్ లో పనిచేసిన వీరిద్దరూ అద్దంకి పట్టణంలో దంతవైద్యశాల ప్రారంభిం చి సేవలు అందించమన్నారు. ముందుగా పుజా కార్యక్రమాలు అనంతరం వైద్యశాలను అద్దంకి పట్టణం లో గల ప్రముఖ డాక్టర్స్ కె.రంగారావు, చదలావాడ ఫణీంద్రబాబు, వాహిలా చౌదరి, యస్.కే.పెద్ద మీరావలి, యస్కే.చిన్న మీరావలి, చంద్రశేఖర్, పట్టణ ప్రము ఖులు, చెన్నుపాటి విరాంజనేయులు, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, రిటైర్డ్ ఆర్ జే డి యు దేవ పాలన, బివి క్రిష్ణా రెడ్డి, ధర్మవరపు శ్రావణ్ కుమార్, వుటుకూరి రామ కోటేశ్వరరావు, నాతాని రవీంద్రుడు, పెద్దల సమక్షంలో చెన్నుపల్లి వెంకటేశ్వర్లు మనుమడు విరాజ్, మనుమరాళ్లు జోశ్విత కృష్ణ , బాందవి కృష్ణ లు రిబ్బన్ కట్ చేసి అత్యాధునిక పరికరారల తో ఉన్న "వారాహి "వైద్యశాలను ప్రాంబించారు. వైద్యశాల ప్రారంభము నకు వచ్చిన పలువురు పెద్దలు మాట్లాడుతూ ఇంతటి అత్యాధునిక వసతుల తో హాస్పటల్ అద్దంకి లో నెలకొల్పడం, చుట్టు పక్కల గ్రామాల వారికి చాలా ఉపయోగకరముగా ఉంటుందన్నారు.

# ఓంకార సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ఓంకార సేవ సమితి ఆధ్వర్యంలో స్థానిక ఖాదర్ ఖాన్ సెంటర్ సమీపంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. చలివేంద్రాన్ని నియోజకవర్గ టిడిపి పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమారస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచు కొని ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయటం చాలా సంతోషమని ఆయన అన్నారు. ఓంకార్ సేవా సమితి సభ్యులు గండే సాంబశివరావు, అవ్వరు రామారావు, కొఠారి నాగరాజు, అక్కల శ్రీనివాసరావులను అభినందించారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి టౌన్ టిడిపి అధ్యక్షులు నాగుల పున్నారావు, టిడిపి నాయకులు నాగుల నరేంద్ర, విస్సం శెట్టి శ్రీనివాసరావు, ఏనుగుల కోటేశ్వరరావు, మత్తి శీను, సొంటి కోటయ్య, వీరంకి వెంకట శివ, రావూరి అప్పయ్య, బెల్లంకొండ ముక్తేశ్వరరావు, విన్నకోటి రామారావు, అందే సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



## అర్చక పురస్కారాన్ని అందుకున్న మేడూరి

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా ఉగాది వేడుకల్లో భాగంగా వేమూరు మండలంలోని జంపని గ్రామానికి చెందిన శ్రీ చెన్నకేశవ స్వామి వారి ఆలయ వంశపారంపర్య అర్చకులు మేడూరి శ్రీనివాసమూర్తి ఆదివారం బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అర్చక పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ద్వారా నగదు బహుమతి, మెమొంటో,ప్రశంసా పత్రం, దృశ్యాలువా లతో కలెక్టర్ సత్కరించారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, శాసనసభ్యులు నరేంద్ర వర్మ, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సురేష్ బాబు, జిల్లాస్థాయి ఇతర శాఖల అధికారులు,దేవాదాయ శాఖ వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు: కుమారస్వామి



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: పవిత్ర రంజాన్ సందర్భంగా ఈనెల అంతా ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాసం ఉంటూ సమస్త మానవాళి సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్ధన చేస్తున్న ముస్లిం సోదరులకు రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమారస్వామి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## భట్టిప్రోలు పంచాయితీకి 15 రిక్షాలు

### జెండా ఊపి ప్రారంభించిన సర్పంచ్



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామపంచాయతీ పారిశుధ్ధ్య పనుల నిమిత్తం 15 కొత్త రిక్షాలను కొనుగోలు చేసినట్లు గ్రామ సర్పంచ్ దారా రవి కిరణ్మయిచెన్నయ్య ఆది వారం తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రతి వార్డు కు ఒక్కొక రిక్షా ద్వారా పంచాయతి స్వీపర్లు వీధులను శుభ్రం చేస్తూ,ప్రతి ఇంటి చెత్తను కలెక్ట్ చేసుకుని గ్రామాన్ని స్వచ్ఛభారత్ కింద పరిశుభ్రంగా ఉంచాలనే ఆలోచనల తో రిక్షాలు కొనుగోలు చేయడం జరిగిందన్నారు.నూతన రిక్షాలను సర్పంచ్ రవికిరణమయి,ఉపసర్పంచ్ బూర్లె రామ ప్రసాద్ లు జండా లు ఊపి ప్రారంభిం చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ కోట శ్రీనివాసరావు,ఉప సర్పంచ్ బూర్లె రామ ప్రసాద్,6 వార్డు మెంబరు పెరికల శ్యాంసుందర్ మరియు కార్మిక సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## వరికుప్పకు నిప్పు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండ లంలో ని కోమలి గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు కలకోటి కిషోర్ రెడ్డి కి చెందిన ఒక ఎకరం వరికుప్ప ను గుర్తు తెలియని దుండగులు నిప్పు పెట్టారు కోమలి గ్రామంలో ఎన్నడూ జరగలేదు. రాజకీయ కక్షతో ఎవరైనా నిప్పు పెట్టి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బాధ్యులైన వ్యక్తులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు కోరారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు: మాజీ మంత్రి శిద్దా



ఒంగోలు, మేజర్‌న్యూస్: రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంతో పవిత్రమైన రంజాన్ మాసం అంతా నియమనిష్ఠలతో, కఠోరమైన ఉపవాసాలతో, దైవ ప్రార్థనలతో గడిపి, పేద వారికి సాయం చేస్తూ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని పేర్కొన్నారు. త్యాగం, సేవానిరతి, పవిత్రతలకు ప్రతీకైన రంజాన్ ఘనంగా జరుపుకోవాలని సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అల్లాహ్ కృపా కటాక్షాలతో రంజాన్ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆయన కోరారు.





## జిల్లా అభివృద్ధికి నిర్విరామంగా శ్రమించాలి



**మొదటి పేజీ తరువాయి** తెలిపారు. జిల్లా అభివృద్ధిలో చేపడుతున్న పలు కార్యక్రమాల గురించి జిల్లా కలెక్టర్ వివరించారు. కలెక్టర్ ఆఫీస్ ఆవరణ మొదలుకొని జిల్లా ఎస్పీ బంగ్లా వరకు సిమెంట్ రోడ్ మంజూరైందన్నారు. పనులు టెండర్ దశలో ఉన్నాయని రాబోవు రోజుల్లో ఆ సిమెంట్ రోడ్డును హైవేకు కలుపుతామని తెలిపారు.

బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ ప్రజలకు, అధికారులకు, చిన్నారులకు శ్రీ విశ్వావసు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాకు సంబంధించి మంచి అధికార బృందం ఉందన్నారు. అధికారులు జిల్లా అభివృద్ధి కోసం శ్రమిస్తున్నారని అన్నారు. జిల్లా వ్యవసాయం, విద్యా, ఆక్వా రంగాల్లో బాగా అభివృద్ధి చెందిందని తెలిపారు. ప్రభుత్వానికి బాగా ఆదాయం తెచ్చే రంగం పర్యాటక రంగం అన్నారు. పర్యాటకులు ఈ ప్రాంతానికి ఎక్కువగా రావాలన్నారు. సూర్యలంక బీచ్‌కు క్లీన్ అండ్ సాండ్ బీచ్‌గా ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. ఈ స్థానాన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం స్వదేశీ దర్శన్ 2.0 కింద సూర్యలంక బీచ్ అభివృద్ధికి 97 కోట్ల 52 లక్షలు ఈ పద్దులోనే మంజూరు చేసిందని తెలిపారు. ఇది చాలా గర్వించదగ్గ విషయం అన్నారు. జిల్లా కలెక్టర్ వారి ప్రమేయంతో కేంద్ర ప్రభుత్వానికి పంపాల్సిన అన్ని ప్రతిపాదనలు సకాలంలో సరైన పద్ధతిలో పంపడం వలన ఆ నిధులు ఈ జిల్లాకు మంజూరైనట్లు తెలిపారు. ఇటీవల జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి ద్వారా జిల్లా ఎస్పీ అభినందనలు పొందారని తెలిపారు. మంచి అధికార బృందం ఉన్నందున జిల్లా అభివృద్ధి పరిధిలో ముందుకు వెళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోతుల సునీత, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియాలు ప్రజలకు, అధికారులకు, విద్యార్థినీ విద్యార్థులకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినులు నృత్య ప్రదర్శన చేసి ఆకట్టుకున్నారు. జిల్లాలోని వివిధ దేవాలయాల పూజారులకు, వివిధ రంగాల్లో ప్రముఖులకు, విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉగాది పురస్కారాలు కలెక్టర్, ఎమ్మెల్యే, జిల్లా సంయుక్త కలెక్టర్ చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థినులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలి: కలెక్టర్, ఎస్పీలు

బాపట్ల, మేజర్‌న్యూస్: ఒకటో తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ జె.వెంకటమురళి అధికారులను ఆదేశించారు. ఆదివారం చిన్నగంజాం మండలం కొత్త గొల్లపాలెం జరగనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను కలెక్టర్ వెంకటమురళి, ఎస్పీ తుషార్ డూడి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏప్రిల్ 1న మండలం కొత్త గొల్లపాలెం గ్రామంలో పేదల సేవలో పెన్షన్ల పంపిణీ పర్యటన నేపథ్యంలో అధికారులకు కేటాయించిన బాధ్యతలను రేపు సాయంత్రంలోగా పూర్తి చేయాలని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆయన పోలీసు అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి దిగే హెలీ ప్యాడ్ ను పటిష్టంగా ఏర్పాటు చేయాలని ఆయన ఆర్ %డ% బి అధికారు లకు చెప్పారు. ప్రజా వేదిక వద్ద 2వేల మంది ప్రజలు హాజరయ్యే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులకు చెప్పారు. ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా మంచినీటిని సరఫరా చేయాలని ఆయన అధికారులు చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా రవాణా శాఖ అధికారి పరంధామరెడ్డి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి మాధవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.





## 'శ్రీ విశ్వావసు' నామ సంవత్సరంలో జిల్లా ప్రగతికి నాంధి పలకాలి

**మొదటి పేజీ తరువాయి** జరుపుకోవడం జరుగుచున్నదన్నారు. ఈ విశ్వావసు నామ సంవత్సరంలో అధిపతి రాజుగా సూర్యుడు ఉండటం, అదే విధంగా రైతులకు, అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగే విధంగా, వర్షాలు సమృద్ధిగా సకాలంలో పడే విధంగా ఉండటం చాలా సంతోషమన్నారు. ఈ సంవత్సరం రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరగాలని, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి నాంధి పలకాలన్నారు. విజన్ 2047లో భాగంగా పేదరికం లేని సమాజమే లక్ష్యంతో ఈ రోజు అమరావతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి4 విధానాన్ని ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ దేశ విదేశాల్లో నివశించే ప్రతి తెలుగు వారు ఘనంగా జరుపుకునే పండుగ ఉగాది పండుగ అని, ఈ విశ్వావసు నామ ఉగాది సంవత్సరంలో ప్రజలందరికి సుఖ సంతోషాలతో మేలు జరగాలని ఆశిస్తూ, పేద ప్రజలకు మంచి జరగాలన్న లక్ష్యంతో ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పి-4 కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సంతనూతలపాడు శాసన సభ్యులు బిఎన్ విజయకుమార్ మాట్లాడుతూ నియోజక వర్గ, జిల్లా, రాష్ట్ర ప్రజలందరూ ఈ సంవత్సరం అభివృద్ధి చెంది సంతోషంగా జీవనం సాగించాలని కోరుతూ అందరికి విశ్వావసు నామ ఉగాది సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఏపీ మాల వెల్ఫేర్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా. విజయ కుమార్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణలు మాట్లాడారు. తొలుత శ్రీ మఠంపల్లి దక్షిణామూర్తి విశ్వావసు నామ సంవత్సరంలో ఏఏ రాశుల వారికి ఎలా వుంటుందో రాశుల వారిగా పంచాంగ శ్రవణం వినిపించారు.అనంతరం కవి, రచయిత, పాఠ్య పుస్తక రచయిత, నాగభైరవ సాహిత్య పీఠం నిర్వహణ, విశ్రాంతి తెలుగు ఉపాధ్యాయులు, ఉపన్యాసకులు డా నాగభైరవ ఆదినారాయణ, అష్టావధాని, మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఎం. నాగ కుమార శర్మ, అష్టావధాని, ఉపాధ్యాయులు ధూపాటి రామచార్యులు, పద్య కవి, సాహిత్య వేత్త, సమీక్షకులు, గాయకులు, మహతి సాహితీ సంస్థ నిర్వాహకులు, టంగుటూరు ఎంఈవో-2 తన్నీరు బాలాజీ, కవయిత్రి, ఉప్పుగుండూరు జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు డా. మున్నంగి రాజకుమారి, కవయిత్రి, ఉపాధ్యాయులు, శ్రీశ్రీ















నాగభూషణం, సాహిత్యంలో డాక్టరేట్, తెలుగు కళావేదిక జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి పండిట్ శేషాచెల వాసుచే ఉగాది కవి సమ్మేళనం జరగగా, ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరూ ఆసక్తితో వినడం జరిగింది.

అనంతరం వీరితో పాటు మాధవాచారి, ఇమ్మాన్యుయేల్, శివకుమారి (నళిని ప్రియ కూచిపూడి నృత్యా నికేతన్), ఆదినారాయణ (సాహిత్య వేత్త), ఖాసిం (మ్యూజిక్ డైరెక్టర్ ఇన్ ఫిలిమ్స్) వారిని మంత్రి స్వామి సన్మానించి ఉగాది పురస్కారాలను అందచేయడం జరిగింది.

దేవాదాయ శాఖ తరపున నంద్యాల ప్రసాద్ చార్యులు, అర్చకులు, వెలుగొండ వెంకటేశ్వర స్వామి దేవస్థానం గార్లెదిన్నె వారిని, కొండవీటి సుదర్శనాచార్యులు, అర్చకులు, లక్ష్మి నరసింహ స్వామీ దేవస్థానం, దోర్నాల వారిని, శంకర్ మంచి ప్రసాదశాస్త్రి అర్చకులు, శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం, ఒంగోలు వారిని, మండాడి, నరసింహమూర్తి, వేద పండితులు శ్రీఆంజనేయ స్వామి దేవస్థానం, సంతపేట, ఒంగోలు వారిని ఈ సందర్భంగా సన్మానించి ఉగాది పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా అఫెక్స్ ఉన్నత పాఠశాల, పేస్ ఉన్నత పాఠశాల, డ్రీమ్స్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ ఉగాది వేడుకల్లో ఎపి పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డా. నూకసాని బాలాజీ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు, కనిగిరి ఆర్డిఓలు లక్ష్మి ప్రసన్న, కేశవర్ధన్ రెడ్డి, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, జిల్లా విద్యా శాఖాధికారి కిరణ్ కుమార్, ఎస్ సి కార్పోరేషన్ ఈడి అర్జున్ నాయక్, డీపీఓ వెంకటనాయుడు, సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్, దేవాదాయ శాఖ ఏసి జనార్ధన్‌రెడ్డి, ఐసిడిఎస్ పిడి హేనసుజన, మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, దితిసి సుశీల, సిపిఓ వెంకటేశ్వర రావు, అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఆర్థిక భరోసా కల్పించేందుకే సీఎంఆర్ఎఫ్

**మొదటి పేజీ తరువాయి** ఏ ఒక్కరికి కూడా లబ్ధి చేయనివ్వకుండా కక్షపూరితంగా వ్యవహరించిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎక్కడా కూడా రాజకీయానికి తావు లేకుండా అర్హులైన పేదలందరికీ ముఖ్యమంత్రి సహాయనిధి అందిస్తుందన్నారు. మూడోసారి ఎమ్మెల్యేగా నన్ను మీ ప్రతినిధిగా ఎన్నుకొని పెద్ద బాధ్యత నాపై ఉంచారన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని మీరందరూ అండగా ఉన్నారన్నారు. ఈ అవకాశాన్ని ఈ ప్రాంత అభివృద్ధికి ప్రాంత ప్రజల శ్రేయస్సుకి నా శక్తివంతన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే ఏలూరి తెలియజేశారు.



## ఉగాది పురస్కారం అందుకున్న 'పుట్టంరాజు'

అద్దంకి, మేజర్‌న్యూస్: విజయవాడ, తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం జరిగిన ఉగాది పురస్కార ప్రదానోత్సవంలోఅద్దంకి పట్టణానికి చెందిన ప్రముఖ సాహితీవేత్త పుట్టంరాజు శ్రీరామ చంద్ర మూర్తి సాహిత్య విభాగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు. ఈ పురస్కారాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా, పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సమక్షంలో ప్రదానం చేశారు. సృజన సంస్థలో ఉపాధ్యక్షునిగానూ, కార్యదర్శిగానూ, సాహితీ కౌముది సంస్థ ద్వారా మరియు పుట్టంరాజు బుల్లెయ్య రామ లక్ష్మమ్మల ఛారిటబుల్ ట్రస్టు ద్వారా కవిలోక ప్రముఖులను, కళాకారులను సన్మానించడంలో ముందుంటున్న పుట్టంరాజు ఉగాది పురస్కారం అందుకున్న నేపథ్యంలో వారణాసి రఘు రామశర్మ, ఈ.ఈ. మస్తాన్ రావు, బి.వి. కృష్ణారెడ్డి, చిన్ని మురళీ కృష్ణ, గాడేపల్లి దివాకర దత్తు, చప్పిడివీరయ్య, కె.వి. పోలిరెడ్డి, చుండూరి మురళీ సుధాకర రావు, పుట్టంరాజు చక్రధర్, తాండ వకృష్ణ, ఇలపావులూరి శేషశ్రీధరశర్మ, ఇలపావులూరి శేషతల్ప శాయి, కుందా సుబ్బారావు తదితరులు అభినందించారు. సంస్కృతి, సాహిత్య అభివృద్ధికి నిత్యం కృషి చేస్తున్న పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి గారికి పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి: పువ్వాడి



పామూరు, మేజర్‌న్యూస్: సీఎం సహాయనిధి పథకాన్ని పేద, మధ్యతరగతి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలుగు దేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను ఆదివారం టిడిపి కార్యాలయంలో మండలంలోని పలు గ్రామా లకు చెందిన లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. పట్ట ణానికి చెందిన దేవకి నవనీతంకు రూ.1,46,000లు, రజాసా హెబ్ పేట గ్రామానికి చెందిన మేలింగి వెంగయ్యకు రూ.336 70ల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత లు సయ్యద్ అమీర్ బాబు, పందిటి హరీష్, శ్రీని వాసులు, మొగులూరు మధు, ఎర్రగొర్ల రమేష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ తల్లికి ప్రత్యేక అలంకరణ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న పోలేరమ్మ దేవస్థానం ఆలయంలో ఆదివారం ఉగాది పండుగ సందర్భంగా పోలేరమ్మ తల్లిని ప్రత్యేకంగా అలంకరణ చేపట్టినట్టు ఆలయ కార్యనిర్వాహణాధికారులు తెలిపారు. ఈ ఉగాది పండుగకు భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి ఆలయంలో చేరుకుని మొక్కులు చెల్లించారు. భక్తులు కోరిన కోరికలు తీర్చే తల్లి పోలేరమ్మ తల్లి అంటూ ఆలయం చుట్టూ ప్రదర్శనలు చేపట్టారు. అమ్మవారి దర్శనం అనంతరం వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు పంచి పెట్టినట్టు కమిటీ మెంబర్ తెలిపారు.

## రవిశంకర్‌కు ఆకుపాటి జన్మదిన శుభాకాంక్షలు



పామూరు, మేజర్‌న్యూస్: రవి శంకర్ గ్రూప్ అధినేత ప్రకాశం జిల్లా జనసేన నాయకులు కంది రవిశంకర్‌కు ఎంపీటీసీల సం ఘం జిల్లా అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలి పారు. ఆదివారం ఒంగోలులోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిశాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో మరెన్నో జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆకుపాటి వెంకటేష్ మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

# కనుల పండువగా జాళ్లపాలెం బ్రహ్మంగారి తిరునాళ్ల



కొండపి, మేజర్‌న్యూస్: మండలంలోని పెదకండ్లగుంట పంచాయతీ పరిధిలోని జాళ్ళపాలెం గ్రామంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి తిరుణాలను గ్రామస్తులు అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుండి భక్తులు దేవస్థానానికి పెద్ద ఎత్తున పోటెత్తారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావడంతో పాటు తెలుగు రాష్ట్రాలు ఆంధ్ర, తెలంగాణతోపాటు తమిళనాడు నుండి భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. మొక్కులు తీరిన భక్తులు పొంగళ్ళు పెట్టుకుని స్వామివారికి మొక్కులు చెల్లించారు. గుడి ముందు ధ్వజస్తంభం వద్ద కొబ్బరికాయలు కొట్టుకున్నారు. కాగా దేవస్థానం పాలకవర్గం సమన్వయ లోపంతో భక్తులు ఇబ్బంది పడ్డారు. ఎండోమెంట్ అధికారులు సైతం దగ్గర్లో లేరు. నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో క్యూ వద్ద భక్తులు తోపులాటతో పిల్లలు, ముసలి వాళ్లు, మహిళలు ఉక్కిరిబిక్కిర య్యారు. పాలకవర్గం ఎండో మెంట్ వర్గం భక్తుల నుండి వచ్చే ముడుపుల కోసం ఆరాట పడటం తప్ప , భక్తులకు స్వామి వారి దర్శనం సక్రమంగా చేపించే దానిలో విఫలమయ్యారు. భక్తులు తోసుకుంటున్న తమకు పట్టనట్లు వ్యవహరించారు. భక్తులు దేవునికి కానుకలు సమర్పించుకునే క్రమంలో కొంతమంది అక్కడ హుండీలో వేయమని , మరి కొంతమంది పళ్లెంలో వేయమని రకరకాలుగా చెప్పడంతో దేవుని దర్శనం కోసం వచ్చిన భక్తులు ఇదేవి గోల రా బాబు అని తలలు పట్టుకున్నారు. 100 సంవత్సరాలకు పైగా చరిత్ర ఉన్న తిరునాళ్లలో భక్తులకు సరైన సౌకర్యాలు కల్పించక పాలకవర్గం మరియు ఎండోమెంట్ పాలకులు విఫలమయ్యారని భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి ఇబ్బందులు మరోసారి తలెత్తకుండా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకొని స్వామివారి దర్శనం తోపులాట లేకుండా అయ్యేలా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. కాగా వచ్చిన వేలాది మంది భక్తులకు కొంతమంది దాతలు మజ్జిగ మంచినీళ్ల ప్యాకెట్లు అందించడంతోపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వచ్చే తిరుణాల సమయంలో అయినా పోలీసులు ముందస్తు పటిష్ట చర్యలు తీసుకొని క్యూ సక్రమంగా ముందుకు సాగేలా పక్కా ప్రణాళికలతో భక్తులకు ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకుంటారని భక్తులు కోరుతున్నారు.

# దేవాలయానికి చేరుకున్న నూతన రథం





బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: శ్రీ విశ్వవసు నామ తెలుగు సంవత్సర ఉగాది సందర్భంగా భావపూరి శ్రీ కీర భావన్నారాయణ స్వామి వారి నూతన రథాన్ని తూర్పు సత్రం వద్ద నుండి బయలుదేరి బాపట్ల రథం బజారులో గల శ్రీ క్షీర భావనారాయణ స్వామి వారి దేవాలయం దగ్గరకు చేర్చే ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, ఇతర పుర ప్రముఖులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పురస్కారం అందుకుంటున్న డాక్టర్ బొర్రా గోవర్ధనరావు



నగరం, మేజర్‌న్యూస్: 2025వ సంవత్సరానికి విశ్వావసు ఉగాది పురస్కారాల్లో భాగంగా డాక్టర్ బొర్రా గోవర్ధనరావుకు కళారత్న అవార్డును ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అందజేశారు. ఆదివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ఉగాది పురస్కారాలు కార్యక్రమంలో ఆయనను పురస్కారంతోపాటు దుశ్శాలువా, జ్ఞాపిక, 10 వేల రూపాయిల నగదుతో సత్కరించారు. భిన్న రకాల సాహితీ ప్రక్రియలకు ప్రాణంపోసి, బౌద్ధ రచయితగా రాష్ట్రంలో అగ్రశ్రేణి రచయితల్లో ఒకరుగా నిలిచినందుకు బొర్రా గోవర్ధనరావుకు కళారత్న అవార్డు లభించింది. నగరంలో శాంతి నికేతన్ విద్యా సంస్థ డైరెక్టర్‌గా పలు పోటీ పరీక్షలైన నవోదయ, గురుకుల విద్యాలయాలకు గ్రామీణ ప్రాంతాల నుంచి సుమారు 500 మందికి పైగా ప్రవేశార్హతలు సాధించడమేగాక, 43 బౌద్ధం రచనల తోపాటు, 112 సైన్స్, గణితం, వ్యవసాయం, జీవిత చరిత్రలు, సామాజిక రచనలు చేశారు. ఉభయ రాష్ట్రాల తోపాటు వివిధ జాతీయ సంస్థల ద్వారా 15 పైగా అవార్డులు అందుకున్నారు. ఎన్నో సంఘాలకు అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా, సెక్రటరీ జనరల్‌గా, ఆర్గనైజింగ్ సెక్రటరీగా, కార్యదర్శిగా పదవులు అలంకరించారు. దిన, మాసపత్రికల్లో ఈయన రచించిన సైన్స్, గణితం, బౌద్ధం, టూరిజంపై వేయికి పైగా వ్యాసాలు, ధమ్మపథం శీర్షికలో బౌద్ధ కథలు, బౌద్ధవాణి, జ్యోతిర్మయం శీర్షికలో కథలతోపాటు సందేశాలు ప్రచురితమయ్యాయి. 2015లో ప్రపంచ శాంతికి దోహదపడే బౌద్ధ రచనలకు ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థ అయిన అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ వారు గోవర్ధనరావును గౌరవ డాక్టరేట్‌తో సత్కరించారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లు పూర్తి చేయాలి: కలెక్టర్ మురళి



బాపట్ల మేజర్ న్యూస్: ఏప్రిల్ ఒకటో తారీకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లును యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. ఆదివారం చిన్నగంజాం మండలం కొత్త గొల్లపాలెం జరగనున్న పర్యటన ఏర్పాటులను జిల్లా కలెక్టర్ వెంకట మురళి, తుషార్ డూడి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏప్రిల్ 1వ తేదీన చిన్నగంజాం మండలం కొత్త గొల్లపాలెం గ్రామంలో పేదల సేవలో పెన్షన్లు పంపిణీ పర్యటన నేపథ్యంలో అధికారులకు కేటాయించిన బాధ్యతలను నేడు సాయంత్రంలోగా పూర్తి చేయాలని చెప్పారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి దిగే హెలీ ప్యాడ్ ను పటిష్టంగా ఏర్పాటు చేయాలని ఆయన ఆర్ అండ్ బి అధికా రులకు చెప్పారు. ప్రజా వేదిక వద్ద 2వేల మంది ప్రజలు హాజరయ్యే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు చెప్పారు. ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా మంచినీటిని సరఫరా చేయాలని అధికారులు చెప్పారు. ఈ కార్యక్ర మంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా పంచా యతీ అధికారి ప్రభాకర్, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా రవాణా శాఖ అధికారి పరంధామరెడ్డి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి మాధవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరీ, సోదరులందరికీ రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు



రేపల్లె, మేజర్‌న్యూస్: 30 రోజులు కఠిన ఉపవా సాలు అనంతరం ఈద్ ఉల్ ఫితర్ జరపుకుంటున్న ముస్లీమ్ సోదరులకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ నెల రోజుల పాటు చేసిన ఉపవాసాలు, దీక్ష ప్రార్ధనలు అల్లాహ్ చేరుకోవాలని మనసారా కోరుకుంటున్నా నన్నారు. ముస్లీమ్ సోదరులు నెల రోజుల పాటు చేసిన ఉపవాసాలు, ప్రార్థనలు మిమ్మల్ని సర్వశక్తి మంతుడికి దగ్గర చేయాలని, మీ హృదయాన్ని శాంతితో నింపాలని కోరుకుంటున్నానని తెలిపారు. రంజాన్ పర్వదినం ముస్లీమ్ సోదరులందరికీ సంతోషాన్ని, శాంతిని, ఆనందాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నానన్నారు.

## సొరకాలంకమ్మ తల్లికి ఉగాది పూజలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: గత 30 సంవత్సరాల సొరకాయలంకమ్మ తల్లి ఆలయంలో ఉగాది పూజలు చేస్తున్నామని ఆలయ నిర్వాహకులు పెదమల్లు ఉదయచంద్రరావు అన్నారు. కర్లపాలెం మండలం చింతాయపాలెం తూర్పుపాలెంలో వేంచేసియున్న శ్రీ సొరకాలంకమ్మ తల్లి ఆలయంలో ఉగాది ని పురస్కరించుకుని పంబల వారి కథ, విశేష పూజలు,జలాభిషేకం,బొట్టులు,మొక్కుబడులు, అనంతరం అన్న సంతర్పణ కార్యక్ర మం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెద మల్లు రంగారావు, మంగమ్మ, భాస్కరరావు, మార్కొండేయులు, వెంకటరావు, తన్నీరు సాయి,అంకమ్మరావు, దేవరి ద్వారక సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు,శోభారాణి పాల్గొన్నారు.

## ముస్లిం సమాజానికి రంజాన్ శుభాకాంక్షలు: గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్ : ముస్లిం సోదర సోదరీమ ణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలను ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి తెలియ చేశారు. 'రమదాన్ ముబా రక్! ఈ పవిత్ర మాసం మనందరికి ఆనందం, శాంతి, ఆత్మీయతను కలిగించును. రమదాన్ నెలలో ఉపవాసం నిదానంగా పాపాలను క్షమించి, మనసును శుద్ధి చేయడానికి ఒక గొప్ప అవకాశాన్ని ఇస్తుందన్నారు.

# ఎంపి మాగుంటకు శ్రీకృష్ణదేవరాయ సత్కారం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : శ్రీ విశ్వావసు నామ ఉగాది పర్వ దినాన్ని పురస్కరించుకొని శ్రీకృష్ణ దేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి కార్యవర్గం ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి శాలువా, జ్ఞాపిక పుష్పమాలతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపింది. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఉగాది కవితా మహోత్సవాలను నిర్వహిస్తున్న శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవాసమితి బృందాన్ని ఆయన అభినం దించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ దేవరాయ సాహిత్య సేవాసమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు, సభ్యులు మద్దులూరు సుబ్బారావు, సివియన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ అధ్యక్షులు ఈదుపల్లి గురునాధ రావు, ఉపాధ్యక్షులు రామిరెడ్డి, నితిన్, రాజ్ రెడ్డి, సభ్యులు కరేటి కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తా: డాక్టర్ చాపల వంశీకృష్ణ

## శ్రీరామ్ హాస్పటిల్‌లో పేద కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ





ఒంగోలు, మేజర్‌న్యూస్ : రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో 100 పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందించడం జరిగిందని శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రముఖ ఎముకలు, కీళ్ల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్. చాపల వంశీకృష్ణ తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చాపల వంశీకృష్ణ మాట్లాడుతూ రంజాన్ పండుగ అనేది దివ్య ఖురాన్ గ్రంథం ఆవిర్భవించిన నెల అని, ఈ నెలలో ముస్లిం సోదర, సోదరీమణులు భక్తి శ్రద్ధలతో ఉపవాసాలు నిర్వహించి, దానధర్మాలు చేస్తుంటారని, రంజాన్ పండుగ మానవాళికి హితాన్ని బోధిస్తుందని, క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ పండుగ అని తెలియజేశారు. శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పేద ప్రజల సేవకు ఎల్లప్పుడూ ముందుంటుందని, గత 15 సంవత్సరాలుగా ప్రతి నెల మొదటి గురువారం పేద ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని తెలియజేశారు.

అలాగే శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ప్రముఖ మెదడు మరియు వెన్నెముక శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ షేక్ వలి బాబు ఆధ్వర్యంలో న్యూరాలజీ, న్యూరో సర్జరీ వైద్య సేవలు ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ముస్లిం హక్కుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ సెక్రటరీ సర్దార్ భాష, ప్రకాశం జిల్లా ఏసీ అండ్ రిఫ్రిజిరేటర్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ జానీ, నబీ కరిముల్లా, ఏసీ కరీముల్లా, ప్రముఖ ప్రసూతి, స్త్రీ వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ చాపల శాంతి కుమారి, జనరల్ మెడిసిన్ వైద్య నిపుణులు సానల ధీరజ్ బాబు, మెదడు, వెన్నెముక శాస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ షేక్ వలి బాబు, ఫిజియోథెరపీ డాక్టర్ పొక్కిన ఏడుకొండలు, దంత వైద్య నిపుణులు డాక్టర్ నందలూరు సరయు, శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సైదా, ఫ్రంట్ ఆఫీస్ మేనేజర్ చిరంజీవి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు పెన్నిధి

## లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి



పామూరు, మేజర్‌న్యూస్: సీఎం సహాయనిది పేదలకు పెన్నిదని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నర సింహారెడ్డి అన్నారు. పామూరు మండలంలోని అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన ఐదు మందికి సీఎం రిలీఫ్ పండ్ లబ్ధిదారులకు అమరావతి గ్రౌండ్‌లోని టిడిపి కార్యాలయంలో చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామన్నారు. ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఐ టిడిపి కనిగిరి నియోజకవర్గ కో ఆర్డినేటర్, అయ్యవారిపల్లి టిడిపి యువ నాయకులు మార్నేని రామకృష్ణ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పి4 సదస్సుకు వెళ్తున్న బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: విజయవాడలో జరగనున్న జీరో పావర్టీ పి 4 ప్రారంభోత్సవ సదస్సుకు కనిగిరి నియోజకవర్గం నుండి ఆదివారం ప్రత్యేక బస్సులో తరలి వెళ్లారు. బస్సుకు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ పేదరికంలో ఉన్న వారిని ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం పి4 కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. విజయ వాడలో జరుగుతున్న సదస్సును సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందా లన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ఎన్‌విఎల్ హనుమంతరావు ఉన్నారు.

# అద్దంకి నియోజకవర్గంలో 7.72 కోట్లతో బీటీ రోడ్లు: మంత్రి గొట్టిపాటి

బల్లికురవ మేజర్‌న్యూస్: అద్దంకి నియోజకవర్గం పరిధిలోని గ్రామాలలో బీటీ రోడ్ల నిర్మాణం కొరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద 7కోట్ల 72లక్షల రూపాయలు మంజురైనట్లు విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా తిమ్మనపాలెం టు ఎర్రబాలెం రోడ్డుకు రూ.1.20 కోట్లు, బండివారిపాలెం టూ మిన్నేకల్లు రోడ్డుకు రూ.3కోట్లు, సంత మాగులూరు టు నెహ్రూ నగర్ రూ.1.50కోట్లు, NH -5 టూ గుడిపాడు 0.80లక్షలు, NH-5 టు కుర్రవానిపాలెం 0.17లక్షలు, ముప్పవరం టు కొండమూరు 0.45లక్షలు,పి.గుడిపాడు టు అలవలపాడు 0.60లక్షలు మంజూరయ్యాయనీ అన్నారు.

## ఘనంగా తెలుగు నూతన సంవత్సర ఉగాది వేడుకలు



దొనకొండ, మేజర్‌న్యూస్: స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోని ఆనంద ఆశ్రమంలో ఉగాది పండుగను పురస్కరించుకొని ఆనందాశ్రమంలో వేంచేసి యున్న సకల దేవతలకు అర్చకులు మణి బాబు శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవతామూర్తులను పూలు పండ్లతో అందంగా అలంకరించారు. అనంతరం మహా నైవేద్యం సమర్పించారు. భైరవానంద స్వామి పరివేక్షణలో పంచాంగ శ్రవణాన్ని వినిపించారు. పంచాంగ శ్రవణం పూర్తయిన తర్వాత భక్తులందరికీ షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. వచ్చిన భక్తులకు ఆరవల్లిపాడు గ్రామ వాస్తవ్యులు బండారి మధు స్వామి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# 10న అగ్రహారం భూములను పరిశీలించనున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.ఎల్.నారాయణ పిలుపు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలో ఇళ్లు లేని పేదలకు గత జగన్ ప్రభుత్వం ఇళ్ళ స్థలాలు పంపినిచేసిన అగ్రహారం భూములను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఏప్రిల్ 10వ తేదిఉదయం 10గంటలకు పరిశీలిస్తారని జిల్లా కార్యదర్శి యం.యల్. నారాయణ తెలిపారు. ఈరోజు ఒంగోలు నియోజకవర్గ సమావేశం నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన స్థానిక మల్లయ్యలింగంభవన్‌లో జరిగింది. ఈ సమావేశా నికి ముఖ్యఅతిధిగా పాల్గొని నారాయణ మాట్లా డుతూ గత ప్రభుత్వం హయాంలో 300కోట్ల ప్రభుత్వ ధనాన్ని ఖర్చుపెట్టి 430ఎకరాలభూమిని అగ్రహారం, చెరుకుంపాలెం వద్దకొనుగోలు చేసి లేఔట్ వేసి షుమారు 22వెలమంది లబ్ధిదారులకు ఒక్క సెంటు చొప్పున పట్టాలను అత్తహసంగా పంపిణిచేశారు. ఒంగోలు నగరంలో పట్టాలు పొందిన 22వేల మంది లబ్దిదారులు పట్టా జెరాక్స్‌తో ఈ కార్యక్రమంలో పాల్గొనాలని లబ్ది దారులకునారాయణ పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్. వెంకట్రావు, పార్టీ నియోజకవర్గ కార్యదర్శి ఆర్. రామకృష్ణ, జిల్లా కార్యవర్గం సభ్యురాలు యం. విజయ, ఒంగోలు రూరల్ మండల కార్యదర్శి గద్దల రవి ఒంగోలు నగర సహాయ కార్యదర్శి శ్రీరామ శ్రీనివాస్, పి.రాంబాబు, సి.హెచ్. వెంకటేశ్వర్లు, రమేష్, నరసింహ, కారుమూడి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు రంజాన్ పర్వదినం

## సామూహిక ప్రార్ధనలకు సిద్ధమైన ఈద్గా ప్రాంగణం



పొదిలి, మేజర్‌న్యూస్: ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ పర్వదినం అత్యంత భక్తిశ్రద్ధ లతో సోమవారం జరుపుకునేందుకు సిద్ధమ య్యారు. 30రోజుల కటోర దీక్షల అనంతరం ఆదివారం నెలవంకను చూసిన ముస్లిం సోదరులు సోమవారం పండుగ జరుపుకోనున్నారు. ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లిం సోదరులు నిర్వహించే సామూహిక ప్రార్ధనల కోసం ఇప్పటికే ఈద్గా ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. ముస్లిం సోదరులు నిర్వహించే సామూహిక ప్రార్ధనలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రంజాన్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ టి వెంకటేశ్వర ఆధ్వర్యంలో ఎస్సై వి వేమన తమ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

# ఎంపి మాగుంటకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఖలీఫతుల్లా భాషా



మద్రిపూడి, మేజర్ న్యూస్: ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డిని ఆదివారం ఒంగోలులోని ఆయన కార్యాలయంలో భారతీయ జనతా మాజ్దూర్ సెల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖలీఫా తుల్లా బాషా కలసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించారు. ముఖ్యంగా కార్మికుల సమస్యలపై పార్లమెంట్‌లో గళంవిప్పలని, కార్మికులు కోసం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో అందరికి అందేవిధంగా సహకారం అందించాలని కోరారు. కావాలని భారతీయ జనతా మాజ్దూర్ సెల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖలీఫాతుల్లా బాషా ఆయన్ను కోరారు. అందుకు స్పందించిన మాగుంట కార్మికులకు అండగా నిలుస్తూ కార్మికుల సంక్షేమ పథకాలు అందరికి అందే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మాగుంటను కలసిన వారిలో ఆదిల్ గ్రూప్ ఆఫ్ బిజినేస్ ఎండి షేక్ ఆదిల్ తదితరులు ఉన్నారు.



## ఘనంగా బ్రహ్మం గారి మాలధారణ మహోత్సవం

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నాగులుప్పలపాడు గ్రామంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో చెడిపోతూ శరభయ్య స్వామి ప్రధాన శిష్యులు, ఆలయ అర్చకులు కొండపు మహేష్ బాబు ఆధ్వర్యంలో గ్రామస్తులు పరిసర ప్రాంత భక్తులు సుమారు 50 మంది శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మాల ధారణ ఆదివారం ధరించారు. ఉదయం పూజలు నిర్వహించి బ్రహ్మం గారి ఆరాధన మహోత్సవానికి మాలలు ధరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని చింతలపాలెం సమీపంలో కొలువైన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఉగాది పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ శ్రీ అభయాంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులు మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్‌ను ఘనంగా సన్మానించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం దాత పల్లేటి తిరుపాల్ రెడ్డి, సాయమ్మ దంపతులు భక్తుల కోసం ఏర్పాటుచేసిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసీపి నాయుకులు నక్క రామకృష్ణ, రామసుబ్బారెడ్డి, బొట్టు శ్రీనివాసులు, విజేత కాలేజీ కరస్పాండెంట్ అరుణోధర్, నలబాల రత్తమ్మ, సింగారెడ్డి, సుధాకర్ రావు, మధుసూదన్ రెడ్డి, వట్టెం వెంకటేశ్వర్లు, రహీం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారత్ పెట్రోలు బంకు ప్రారంభం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: అక్వా సాగు ఎక్కువగా ఉన్న సముద్ర తీర ప్రాంతమైన కర్లపాలెం ,బాపట్లకు భారత్ పెట్రోలు బంకు అవసరం ఎంతైనా ఉందని మాజీ ఎమ్మెల్సీ ,బీజేపీ నాయకులు అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు.కర్లపాలెం జాతీయ రహదారి పక్కన శ్రీ షణ్ముఖ ఫ్యూయల్ స్టేషన్‌ను రిబ్బిన్ కట్ చేసి,వాహనాలకు ఆయిల్ కొట్టి ప్రారంభిం చారు. ఉగాది రోజున ప్రారంభించుకోవడం అభినందనీయమని నిర్వాహకులు సురేషను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధనరెడ్డి, ఎంపీపీ యారం వనజ ,జిట్టా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండగ శుభాకాంక్షలు: ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రశాంతమైన వాతావరణంలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగ జరుపుకునేందుకు తగిన భద్రతా చర్యలు తీసుకుం టున్నామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ఆదివారం రంజాన్ ఉపవా సాలు ముగించుకుని నేడు ఈద్ ఉల్ ఫితర్ జరుపుకునేందుకు సిద్ధమవుతున్న ముస్లిం సోదరులకు జిల్లా ఎస్పీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలుగు వారి పండుగ ఉగాది: సిద్ది బుచ్చేశ్వరరావు



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాలలో ఉగాది పర్వదినం సందర్భంగా శ్రీ స్వామి వివేకానంద అసోసియేషన్ ఆఫ్ ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దేవాంగపురి పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు పాదరక్షలు బహుకరణ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా గౌతమ్ హ్యాండ్ లూమ్స్ అధినేత చేనేత వ్యాపారవేత్త దేవాంగపురి సీనియర్ టీడీపీ నాయకులు సిద్ది బుచ్చేశ్వర రావు మాట్లాడుతు తీపి, చేదు కలసిందే జీవితమని, కష్టం సుఖం తెలిసిందే జీవితమని, జీవితంలో ఆనంద ఉత్సవాలనే పురమా యించడానికి వస్తుంది తెలుగు సంవత్సర ఉగాది పర్వదినం అని చెప్పారు. ట్రస్ట్ తరుపున సేవలు అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో దేవాంగపురి టీడీపీ అధ్యక్షులు పృథ్వి లలితమోహన్, స్వామి వివేకానంద ట్రస్ట్ అధ్యక్షులు బట్ట రవివర్మ, సెక్రటరీ నాసిక శివాజీ, కోశాధికారి పింజల శైలజా, సాల్మన్ సెంటర్ టీడీపీ అధ్యక్షులు వడగ రాజా, సజ్జా బాలనందం, దున్న చిన్నరావు, దేవాంగపురి పంచాయతి జూనియర్ అసిస్టెంట్ కోటేశ్వరరావు, సజ్జా అంజి బాబు, లేళ్ళ వంశీ, బుద్ది కోటేశ్వరరావు, బొడ్డు లలిత కుమార్, టీడీపీ నాయకులు సజ్జా రేణుక, పృథ్వి వెంకటేశ్వర్లు, ఉప్పుగంటి సాంబ శివ రావు, చీరాల రూరల్ బీజేపీ అధ్యక్షులు బక్క మనోహర రెడ్డి, పంచాయతీ సిబ్బంది, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరకొండలో భక్తుల ప్రత్యేక పూజలు



అద్దంకి, మేజర్‌న్యూస్: విశ్వావసు ఉగాది నామ సంవత్సరం సందర్భంగా ఆదివారం వివిధ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. శింగరకొండ ప్రసన్నాంజనేయ, లక్ష్మీనరసింహస్వామి, అద్దంకి ధన్వంతరి దత్తపాదుకా క్షేత్రం, శ్రీదేవి భూదేవి సమేత మాధవ స్వామి, కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానాల్లో భక్తులు బారులు తీరారు. ఆయా ఆలయాల వద్ద షడ్రుచుల ఉగాది పచ్చడిని భక్తులకు అందించారు. ఉదయం లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వద్ద, సాయంత్రం ప్రసన్నాంజనేయస్వామి ఆలయం వద్ద పంచాంగ పఠనం జరిగింది. జన్మనక్షత్రాల వారీగా ఈ ఏడాదిలో జంగబోయే లాభ నష్టాల గురించి పండితులు గుంటూరు సుబ్బరాయశర్మ ప్రజలకు వివరించారు. శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయం వద్ద ఏపీడీ గంగవరపు జోసఫ్ కుమార్ ప్రభావతి దంపతులు మన్యసూక్త పారాయణం జరిపించారు. వేదపండితులు వంగల హరిశంకరావడాని, అర్చకులు కోట లక్ష్మీనారాయణ, ఎస్ఎస్. ఆర్. ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ సహాయ కమిషనర్ తిమ్మానాయుడు, నరసింహ స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## ఉగాది సందర్భంగా అన్నదానం



అద్దంకి, మేజర్‌న్యూస్: విశ్వావసు ఉగాది పండుగ సందర్భంగా పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పాతబస్టాండ్ వద్ద అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి, స్వామి సత్యసైన్య సేవాసమితి సంయుక్తంగా భోజన వసతి కల్పించారు. పురపాలక వైస్ ఛైర్మన్ దేసు పద్మేష్ నేతృత్వం వహించగా పురపాలక సంఘం మేనేజరు బి. శ్రీదేవి ముఖ్యఅతిథిగా హాజరై పూజలు నిర్వహించి అనంతరం అన్నదానం జరిపారు. నిర్వాహకులు వాసు గురుస్వామి, తిరుపతిరెడ్డి, పెద్దన్న, కొండ్రగుంట శ్రీనివాసరావు, మంగమూరి సురేష్ తో పాటు రంగిశెట్టి సాంబశివరావు(లహరి), నర్రా శ్రీనివాసబాబు, కొమ్మాలపాటి సుధీర్, కన్నెబోయిన బాలవీరయ్య, పోకూరి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఉగాది

కొండపి, మేజర్‌న్యూస్: తెలుగు సంవత్సరాదిలో తొలి పండుగ ఉగాది పర్వదినాన్ని ఆదివారం మండల ప్రజ టలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. సృష్టికి ఆది ఉగాది అని భక్తుల నమ్మకం. ఈ ఉగాదిని భక్తులు శ్రీ విశ్వావసు నామ సంవత్సరంగా నిర్వహించుకున్నారు. పలు దేవాలయాలలో పంచాంగ శ్రవణాన్ని పండితులు భక్తులకు వినిపించారు. శ్రీహరి పేరిట ఉన్న ఈ ఉగాది ప్రతి ఒక్కరిలో సంతోషాన్ని ప్రేమానురాగాన్ని అష్టైశ్వర్యాలను కలిగిస్తుందని పండితులు వివరించారు. ఉదయాన్నే లేచి తలంటు స్థానాలు చేశారు. నూతన వస్త్రాలు ధరించారు. సృష్టి ఆరంభం రోజు కాబట్టి కొంతమంది ఆదివారంనాడు నూతన పనులకు శ్రీకారం చుట్టారు. షడ్రుచులు కలిగిన ఉగాది పచ్చడి తయారు చేసుకుని తీసుకున్నారు. చేదు కోసం ఉపయోగించే వేప పువ్వు కడుపులోని నులిపురుగులను తొలగించడంతోపాటు జీర్ణ వ్యవస్థను శుద్ధి చేస్తుంది. మామిడి వలన రోగనిరోధక శక్తి పెరుగుతుంది. చింతపండు మలబద్ధకాన్ని నివారిస్తుంది. కారం రక్త సరఫరాను మెరుగుపరుస్తుంది. ఉప్పు వల్ల కండరాలకు శక్తి వస్తుంది. బెల్లం వలన రక్తం శుద్ధి కావడంతోపాటు తక్షణ శక్తి వస్తుందని ఉగాది పచ్చడి అందరూ తినాలని పండితులు తెలిపారు. ఈ సందర్భంగా కొండపిలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం మరియు శివాలయాల్లో భక్తులు పెద్ద ఎత్తున చేరి పూజలు నిర్వహించుకున్నారు.

## ఎంపి మాగుంటకు టిడిపి నేతలు ఉగాది శుభాకాంక్షలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఉగాది పండుగ సందర్భంగా ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డికి ఆదివారం ఎంపీ కార్యాలయంలో జరుగుమల్లి టిడిపి నేతలు, మాజీ ఎంపీపీ బెల్లం సత్యనారాయణంతోపాటు దగ్గుబాటి సుబ్బారెడ్డి కే.ప్రశాంత్ రెడ్డి, కంచర్ల రామకృష్ణ, పలురువు నేతలు కలిసి ఎంపీ మాగుంట శ్రీనివాస రెడ్డికి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## ఎంపీ మాగుంటను కలిసిన ఆకుపాటి



పామూరు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డిని టిడిపి యువ నాయకులు ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ ఆదివారం ఒంగోలులోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఆకుపాటి వెంకటేష్ మిత్రబృందం పాల్గొన్నారు.



## స్థల వివాదంలో కానిస్టేబుల్‌పై దాడి

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని గవినివారిపాలెంలో స్థల వివాదం నేపథ్యంలో జరిగిన ఘర్షణలో ఓ కానిస్టేబుల్ తీవ్రంగా గాయపడ్డాడు. గ్రామానికి చెందిన చిదరబోయిన నాగేశ్వరరావు సిఐఎస్ఎఫ్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తూ ఉన్నాడు. స్వగ్రహానికి రాగా తన నానమ్మకు చెందిన స్థల విషయంలో చోటుచేసుకున్న ఘర్షనతో గ్రామానికి చెందిన చీదరబోయిన భరత్, లక్ష్మణ్, వీరయ్య, లక్ష్మీనారాయణ, గణేష్‌లు కలసి విచక్షణ రహితంగా కానిస్టేబుల్ నాగేశ్వరరావుపై కత్తితో దాడి చేయగా తీవ్రంగా గాయాలు పాలయ్యాడు. క్షతగాత్రుడుని చికిత్స నిమిత్తం చీరాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## భక్తులకు మజ్జిగ, పులిహొర, మంచినీరు ఏర్పాటు

- మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్



కొండేపి, మేజర్‌న్యూస్: ఉగాది పండుగ సందర్భంగా ఆదివారం మండలంలోని మిట్టపాలెం గ్రామంలో ఉపసర్పంచ్ మండవ మాలకొండయ్య ఆధ్వర్యంలో జాళ్ళపాలెం గుడికి వెళ్ళేటువంటి భక్తులకు మజ్జిగ, పులిహొర, మంచినీరు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాని మాజీ మంత్రి కొండేపి నియోజకవర్గ వైకాపా ఇన్చార్జి ఆదిమూలపు సురేష్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో మిశ్రమ ఫలితాలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో మిశ్రమ ఫలితాలు ఉంటాయని శ్రీ బునీల సమేత జనార్ధనస్వామి అలయ ప్రధాన అర్చకులు బృందావనం శ్రీనివాసాచార్యులు అన్నారు. కర్లపాలెం అగ్రహారంలోని శ్రీ జనార్ధనస్వామి దేవాలయంలో ఉగాది పూజలు నిర్వహించారు.విశ్వక్సేన పూజ,అఖండ దీపారాధన, నవగ్రహ ఆరాధన, కళాశారాధన, స్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు పవన్ శర్మ పంచాంగ శ్రవణం చేశారు.భక్తులకు తీర్థ ప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బృందావనం శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ శ్రీ విశ్వావసు నామ సంవత్సరం లో మిశ్రమ ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదాంతం శ్రీనివాసాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

## షిరిడి సాయిబాబాకు ప్రత్యేక అలంకరణ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే.బిట్రగుంట గ్రామంలో ఉన్న శిరిడి సాయిబాబా మందిరంలో ఉగాది పండుగ సందర్భంగా ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో చేరుకొని బాబా విగ్రహంకు పూలతో ప్రత్యేకమైన అలంకరించినట్టు అర్చకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో బాబా మందిరంలో చేరుకుని సంకీర్తనలు చేపట్టారు.



## ఎంపి మాగుంటను కలసిన లక్ష్మీరెడ్డి

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకొని ఒంగోలు వచ్చిన ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డిని శనివారం అయిన కార్యాలయంలో ప్రముఖ న్యాయవాది ఉడుముల లక్ష్మీరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి అభినందనలు తెలిపారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## ఏల్చూరులో ఉచిత మంచినీటి పథకం ప్రారంభం



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని ఏల్చూరు గ్రామంలో ఉచిత మంచినీటి పథకాన్ని టిడిపి నాయకులు ప్రారంభించారు రానున్న వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఉచిత మంచినీటి పథకాన్ని ప్రారంభించినట్లు నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు దుద్యాల చినగాలయ్య గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలో ఆదివారం జరిగిన విశ్వావసు నామ ఉగాది పర్వదినం సందర్భంగా మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో ఉగాది పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రజలు పలు దేవాలయాలలో తెల్లవారుజామున ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. టంగుటూరులోని పలు దేవుళ్ళ ఉత్సవ విగ్రహాలను గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు.

## ఫ్యామిలీ కోర్టు ఏపిపిగా పాలపర్తి శ్రీనారెడ్డి నియామకం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఫ్యామిలీ అండ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టులో అడిషనల్ పబ్లిక్ ప్యాసికుటర్‌గా పాలపర్తి శ్రీనా రెడ్డి నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా తనకు ఈ పోస్ట్ వచ్చేందుకు సహకరించిన వారందరికీ పాలపర్తి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానంగా జిల్లా ఇన్ఛార్జి మంత్రి, దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు, సంతనూతలపాడు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, బిఎన్ విజయ్ కుమార్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షులుగా సాయిబాబా ఏకగ్రీవ ఎన్నిక

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘం 563/73 సంఘం నూతన అధ్యక్షులుగా పులివర్తి సాయిబాబా (పీఎస్ బాబు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఒంగోలు గాంధీ రోడ్‌లోని పీఎస్ బాబు నివాసం వద్ద విశ్వబ్రాహ్మణ నాయకుల ఆత్మీయ సమావేశం డాక్టర్ బండి కట్ల వీరబ్రహ్మచార్యులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పులివర్తి సాయిబాబాను శాలువాలు పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు. అలాగే ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శిగా సుతారం శ్రీనివాసులును యధావిధిగా కొనసాగిస్తున్నట్లు స్టేట్ నాయకులు తెలిపారు. నూతన అధ్యక్షులు పీఎస్ బాబు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ సంఘానికి నా వంతు కృషి చేస్తానని అలానే అందరిని కలుపుకొని విశ్వబ్రాహ్మణ సంఘం అభివృద్ధికి తోడ్పడతానని తెలిపారు. మై కేబుల్ ఎండి కొండూరు విశ్వసియన్ మాట్లాడుతూ పిఎస్ బాబు సంఘం అధ్యక్షులుగా నియమితులు అవ్వడం సంతోషదాయకమని ఆయన ఎంతో అనుభవం గల వ్యక్తి అని విశ్వబ్రాహ్మణ సంఘంలో పీఎస్ బాబుకి ఎంతో మంచి పేరు ఉందని తెలిపారు. గతంలో కౌన్సిలర్‌గా పనిచేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా



విశ్వబ్రాహ్మణ ప్రధాన కార్యదర్శి సుతారం శ్రీనివాసులు, మైకేబుల్ ఎండి కొండూరు, విశ్వసేన్ స్వర్ణకార సంఘ నాయకులు ఆదిమూలం సుబ్బారావు, విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రావూరి లక్ష్మయ్య, చోడా శ్రీనివాస్ మంచా బాబు, ప్రజాశక్తి బ్రహ్మం, బాలసుబ్రమణ్యం, కీనల శ్రీనివాసాచారి, వేల్పూరి రామారావు, 25వ డివిజన్ అధ్యక్షులు అజయ్ కుమార్, శోభిరాల సుబ్బారావు, బ్రహ్మయ్య, సిద్ధాంతి గోనుగుంట బ్రహ్మేంద్ర, కుమార్ హరనాథ్, దోలానంద ప్రసాద్, మల్లేశ్వరరావు, రంగస్వామి, సామంతపూడి శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

# నారాయణస్వామి దేవస్థానంలో ఉగాది పూజలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం అదేవిధంగా విశ్వావసు నామ సంవత్సరం తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ సందర్భంగా విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి పంచామృత అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం స్వామివారిని ఇతర దేవతా మూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో సత్కరించి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహ బాబు, వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చినఆదినారాయణ ఆధ్వర్యంలో దేవస్థానం ప్రధానఅర్చకులు యం.ప్రసాదుశర్మ, అర్చకుల బృందం పూజలు నిర్వహించి ఉగాది పచ్చడి, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం తదుపరి స్వామివారికి మహానైవేద్యం సమర్పించి కర్పూర హారతులు ఇచ్చారు.



ఆదివారం ఉగాది పర్వదినం కావడంతో భక్తులు భారీసంఖ్యలో పాల్గొని స్వామివారికి పొంగళ్ళు నైవేద్యం పెట్టుకుని స్వామివారిని దర్శించుకుని పూజలుచేసి మొక్కుబడులు చెల్లించుకుని ఉగాది పచ్చడి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానం ఆవరణలో భక్తులకు అరటిఆకుల అన్నప్రసాద వితరణ నిర్వహించారు. సాయంత్రం పంచాంగ శ్రవణం చేసి అనంతరం వేదపండితులను పూలమాలలు పట్టువస్త్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమల్లో దేవస్థానం సిబ్బంది, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# పగడాల ప్రవీణ్ పాస్టర్‌ను చంపిన వారిని వెంటనే శిక్షించాలి

## ప్రవీణ్ పాస్టర్ మృతికి నిరసనగా శాంతి ర్యాలీ నిర్వహించిన క్రైస్తవులు




పొదిలి, మేజర్‌న్యూస్: పగడాల ప్రవీణ్ పాస్టర్‌ను చంపిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని పలువురు పాస్టర్లు, క్రైస్తవ సోదరులు డిమాండ్ చేశారు. ప్రవీణ్ పాస్టర్ మృతికి నిరసనగా ఆదివారం క్రైస్తవ సోదరులు పట్టణంలో భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. క్రైస్తవ సోదరులు చేపట్టిన శాంతి ర్యాలీ స్థానిక తెలుగు బాప్టిస్ట్ చర్చి నుండి విశ్వనాథపురం మీదుగా పెద్ద బస్టాండ్ వరకు సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతి కేసు దర్యాప్తు న్యాయంగా జరపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు వెంటనే స్పందించి దోషులను శిక్షించాలని కోరారు. క్రైస్తవుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న మొండివైఖరి విడనాడాలన్నారు. క్రైస్తవులపై జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాస్టర్లు, పెద్ద ఎత్తున క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు

బల్లికురవ మేజర్ న్యూస్:బల్లికురవ మండలం వ్యాప్తంగా విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలను ప్రజలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని ఆయా దేవాలయాల వద్ద వేద పండితులు,పూజారులు చెప్పిన పంచాంగాన్ని శ్రద్ధగా విన్నారు.







## అంకాలమ్మతల్లి పల్లకి సేవలో బెల్లంకొండ దంపతులు

పొదిలి, మేజర్ న్యూస్: విశ్వావసు నామ నూతన తెలుగు సంవత్సరం ఉగాది పర్వదిన సందర్భంగా పవిత్ర శ్రీఅంకాల పరమేశ్వరి దేవస్థానంలో ఆదివారం నిర్వహించిన అంకాల పరమేశ్వరి పల్లకిసేవలో అంకాల పరమేశ్వరి దేవస్థాన చైర్పర్ డాక్టర్ బెల్లం కొండ శ్రీనివాసరావు, బెల్లంకొండ విజయలక్ష్మి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంకాల పరమేశ్వరి తల్లికి బెల్లంకొండ కళాశాల ప్రాంగణం నుండి బెల్లంకొండ దంపతులు సారే సమర్పించారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## బెల్లంకొండ కాలేజీలో ప్రధాని మన్ కీ బాత్ కార్యక్రమం



పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని కంభాలపాడు బెల్లంకొండ కాలేజిలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి శ్రీమతి బెల్లంకొండ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఆదివారం ప్రధానమంత్రి మన్ కీ బాత్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, బిజెపి పట్టణ అధ్యక్షుడు యుద్ధం మహేష్, బిట్స్ కాలేజ్ సెక్రటరీ బెల్లంకొండ శ్రీనివాసరావు తదితరులు ఈ కార్యక్రమాన్ని వీక్షించారు, కార్యక్రమంలో తెలుగు ప్రజలకు ప్రధాని మోదీ ముందస్తుగా తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు, పెరుగుతున్న టెక్స్ వేస్ట్ గురించి ఆందోళన వ్యక్తం చేశారు. బట్టల్ని రీసైకిల్ చేయమని ప్రజలకు విజ్ఞప్తి చేశారు, తెలంగాణలోని ఆదిలాబాద్ ఆదివాసీ మహిళల గురించి ప్రధాని మోదీ ప్రస్తావించారు. ఆదివాసీ మహిళలు తయారు చేసే ఇప్పపువ్వు లడ్డూల గురించి వివరించారు. ఇప్పపువ్వు లడ్డూల ద్వారా స్వయం ఉపాధి పొందుతూ ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రధాని మోది కొనియాడారు.

## కన్నడ భక్తులకు అన్నదానం



ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రీ మల్లికార్జున స్వామి ఆశ్రమం నందు శ్రీశైలం వెళ్లే పాదాచార్లకు ఉచితంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నిర్వాహకులు మాలపాటి బాలిరెడ్డి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా శ్రీశైలం కాలినడక వెళ్లే భక్తులకు విపిఆర్ ఫౌండేషన్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సాకారంతో ఏర్పాటు చేశారు. ఉగాది పర్వదినం సందర్భంగా కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.

## రంగారాయుడు చెరువు కట్టపై ఉగాది వేడుకలు

### ముస్లీంలకు రంజాన్ తోఫా పంపిణీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: పైనం మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఒంగోలు వాకర్స్ అండ్ జిమ్ మేట్స్ ఆధ్వర్యంలో రంగారాయుడు చెరువు జిమ్‌లో ఆదివారం ఉదయం ఉగాది పండుగను నిర్వహించారు. పూజారిచే నిర్వహించి ఉగాది పచ్చడి పొంగలి, పులిహోరలు ప్రసాదాలుగా అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా ముస్లీం సోదరీ సోదరులకు రంజాన్ తౌఫా, హాట్ బాక్సులు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున రావు, బాషా, కొండలరావు, శ్యామ్, చలపతి, లాయర్ రంగారావు, పోకూరి శేషారావు, కొప్పోలు శ్రీనివాసరావు, బాబు, కొప్పోలు వెంకటేశ్వర్లు, శ్రీనివాస నాయుడు, హుస్సేన్ గంగాధర్, శ్రీదేవి, షాలిని, భారతి, లక్ష్మి, రమా ప్రసాద్, సుజాత, హబీబ్, పుష్పా, శ్రీలత, అనురాధ, ఇందిరా, ఉమామహేశ్వరి, విజయ, తదితరులు పాల్గొన్నారు.

# తేళ్ల అరుణ, అంకమ్మరావులకు ఉగాది పురస్కారాలు

### సీఎం చంద్రబాబు చేతులు మీదుగా ప్రదానం





ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాకు చెందిన ప్రముఖ కవయిత్రి, సామాజిక సేవకురాలు, నరసం (నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం) గౌరవాధ్యక్షురాలు శ్రీమతి తేళ్ళ అరుణ, ప్రముఖ కవి సాహితీవేత్త, రచయిత, నటులు మరియు కళామిత్రమండలి(తెలుగు లోగిలి)సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు లను 2025 సంవత్సరానికి గాను విశ్వావసు ఉగాది పురస్కారాలను ఆదివారం ఉదయం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన సభలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు చేతులు మీదుగా అందుకున్నారు. వీరికి పురస్కారంతో పాటు శాలువా, జ్ఞాపికలతోపాటు, 10వేల రూపాయల నగదును బహుమతిగా ఇచ్చి ఘనంగా సత్కరించారు. నిరంతరం సాహిత్య, సామాజిక సేవా రంగాల్లో వీరు చేస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారాలను ఇచ్చి సత్కరించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, అవనిగడ్డ శాసనసభ్యులు, అవార్డ్స్ కమిటీ చైర్మన్ డాక్టర్ మండలి బుద్ధప్రసాద్, ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక సంఘం చైర్మన్ పొడపాటి తేజస్విని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక సాంస్కృతిక సమితి ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆర్. మల్లికార్జున రావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.









# అట్టహాసంగా కంది రవిశంకర్ జన్మదిన వేడుకలు

**అర్ధరాత్రి నుంచే మొదలైన బర్త్‌డే సంబరాలు**

**జనసైనికుల మధ్య భారీ కేక్ కటింగ్**

**రవిశంకర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు, జనసేన, టిడిపి నేతలు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: రవిశంకర్ గ్రూప్ అధినేత, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్ జన్మదిన వేడుకలు ఆదివారం ఒంగోలులో అట్టహాసంగా జరిగాయి. అర్ధరాత్రి నుండే వేడుకలు మొదలైయ్యాయి. ఒంగోలు నియోజకవర్గ జనసేన ఆధ్వర్యంలో ఓల్డ్ బందర్ రోడ్డులోని ఆయన నివాసం వద్ద 50 కేజీల భారీ కేక్ కట్‌ను కట్ చేయించారు. అనంతరం కంది రవిశంకర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఉదయం నుండి సాయంత్రం వరకు రవిప్రియ మాల్‌లో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, పలువురు పారిశ్రామిక వేత్తలు పుష్ప గుచ్చాలు అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలను తెలియజేశారు. రాబోయే రోజుల్లో జనసేన పార్టీలో తిరుగులేని నేతగా ప్రకాశంలో ఎదగాలని ఆకాంక్షించారు. టిడిపి నేతలతో పాటు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి చనపతి రాంబాబు, జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి, ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్,ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల,ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శులు గోవింద్ కోమలి, మనోజ్ రాయల్, ఆకుపాటి ఉష, ఉంగరాల వాసు, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శులు తన్నీరు ఉష, సుంకర కళ్యాణి, 3వ డివిజన్ అధ్యక్షురాలు షేక్ ముంతాజ్, 8వ డివిజన్ అధ్యక్షురాలు అనంతలక్ష్మి, 21వ డివిజన్ అధ్యక్షురాలు వాసుకి నాయుడు, 9వ డివిజన్ అధ్యక్షులు నరసింహారావు, 49వ డివిజన్ అధ్యక్షులు సుధీర్, 32వ డివిజన్ అధ్యక్షులు సతీష్ దండే, జనసేన నాయకులు కాసాని వాసు, తిరుమలశెట్టి వెంకట్రావు, సుధాకర్ పసుపులేటి, మహేష్ జగతపి, తాళ్లూరి సాయి కుమార్, అవినాష్ నాయుడు పర్చూరి, ఆర్కే నాయుడు, తదితర నగర కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పుష్ప గుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజలందరూ ఆనందంగా జీవించాలి





**పోలీసు సిబ్బందికి, ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు**

**శ్రీ సీతారాముల స్వామివారి ప్రత్యేక పూజల్లో ఎస్పీ దామోదర్ దంపతులు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రీవిశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా శ్రీ సీతా రామచంద్ర స్వామి భక్త జన సేవా సమితి ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో వేంచేసియున్న శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం నందు నిర్వహించిన శ్రీ సీతారాములస్వామి వారి పూజా కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ సతీసమేతంగా పాల్గొన్నారు. అనంతరం ఎస్పీ దంపతులు నూతన పంచాంగా విష్కరణ చేసి, పంచాంగ వితరణ కావించి భక్తులకు పంపిణీ చేశారు. దేవాలయం ఆవరణలో రాగి మొక్కను నాటారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బందికి జిల్లా ప్రజలకు శ్రీ విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఉత్సాహంగా జరుపుకోవాలని, ప్రజలంతా సుఖ, సంతోషాలు, ఆయురారోగ్యాలతోను, అష్టైశ్వర్యాలతోను తులతూగాలని ఆకాంక్షించారు. ఒంగోలులోని జిల్లా పోలీస్ క్వార్టర్స్‌లో ఉన్న శ్రీ సీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో 30.03.2025 నుండి 07.04.2025 వరకు వసంత నవరాత్రోత్సవాలు జరుగును. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఆర్ఐలు సీతారామి రెడ్డి, రమణారెడ్డి, ఖాసీం వల్లి, ఎఆర్ఎస్సైలు, ఆలయ ప్రధాన అర్చకులు యం.రమణ దీక్షితులు, యం.దక్షణా మూర్తి, సీతారామచంద్ర స్వామి భక్త జన సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# భారతరత్న అంబేద్కర్ ఉగాది రాష్ట్రస్థాయి అవార్డులు



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పునాయుడుపాలెం గ్రామంలో ఆదివారం రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా, రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో భారతరత్న అంబేద్కర్ ఉగాది రాష్ట్ర స్థాయి అవార్డులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు దాసరి చెన్నకేశవులు, మాల ఉద్యోగస్తుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుల్లిబిల్లి అశోక్ బాబు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ప్రభుత్వాలు కుట్రపూరితంగా వర్గీకరణ చేయటాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. ఆర్డినెన్స్ కాకుండా సుప్రీంకోర్టు చెప్పినట్టు వెనకబడిన 59 కులాల్లో వెనుకబాడుతనాన్ని అధ్యయనం చేసి కొత్త జనాభా లెక్కల ప్రకారం చర్యలు చేపట్టమని సుప్రీంకోర్టు సూచిస్తే రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టు తీర్పును కూడా అధ్యయనం చేయకుండా వర్గీకరించడం దుర్మార్గమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్సీల వర్గీకరిచేసి దళితుల మధ్య తగాలు పెట్టి తమాషాలు చూస్తుందని ఆరోపించారు. అనంతరం 26 జిల్లాల నుండి వచ్చిన అంబేద్కర్ వాసులకు ఉగాది రాష్ట్రస్థాయి పురస్కారాలను అందించారు. కార్యక్రమంలో మేజర్ చంద్రకాంత్, పగడాల రాజారావు, పండు అశోక్ కుమార్, బాబురావు తుమ్మల ఫ్రాన్సిస్, రమణకుమారి, జ్యోజి మేరీ, జోనీ కుమారి, చిట్టిబాబు, పలువురు రాష్ట్రస్థాయి మాల నాయకులు, అంబేద్కర్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బాబా ఆలయంలో ఎమ్మెల్యే ఉగ్ర పూజలు



కనిగిరి, మేజర్‌న్యూస్: ఉగాది పర్వదినం సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదివారం పట్టణంలోని సాయిబాబా దేవస్థానంలో పూజలు చేశారు. దేవస్థానం కమిటీ వారు ఎమ్మెల్యేను స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షులు కొప్పరపు సత్యాలు, గౌరవాధ్యక్షులు కుందురు తిరుపతిరెడ్డి, సెక్రటరీ బజాజ్ ఓబులా రెడ్డి, కోశాధికారి ముచ్చర్ల ధర్మారావు, మాకినేని సాయిరామ్, విసి రామశాస్త్రి, మనోజ్, మామిడి రమేష్‌బాబు, గంగరాజు తదితరులు ఉన్నారు.



## భారత్ పెట్రోలు బంకు ఏర్పాటు అభినందనీయం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: భారత్ పెట్రోలు బంకు ఏర్పాటు చేయడం అభినందనీయమని నల్లమోతు వారిపాలెం గ్రామ ఎంపీటీసీ సభ్యులు,ఆంధ్రప్రదేశ్ మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అన్నారు.తన సెగ్మెంట్ పరిధి లోని కొత్త నందాయ పాలెం గ్రామంలో నూతనంగా ప్రారంభించ బడిన భారత్ పెట్రోలియం వారి పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని భారత్ పెట్రోల్ బంక్ ,భార్గవి స్కూల్ అదినేత పేరాల వెంకట సురేష్ కు పుష్ప గుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మంద పాటి పరమానందకుమార్, శివారెడ్డి పాల్గొన్నారు

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు: మాజీ ఎమ్మెల్యే కదిరి



కనిగిరి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని ముస్లిం సోదరులకు మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. పవిత్ర రంజాన్ మాసంలో నెల రోజులు పాటు భక్తి శ్రద్దలతో కఠోర ఉపవాసాలు ఉండడం విశేషమన్నారు. మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గం ఆధ్యాత్మికత, మత సామరస్యం, సోదరభావం, దాన గుణం కలిగి పవిత్ర రంజాన్ పండుగను ఆనందోత్సవాలతో జరుపుకోవాలని అల్లా దీవెనలు ప్రతి ఒక్కరికి ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## మండల ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు

**- మండల కోఆప్షన్ మహబూబ్, షేక్ బుజ్జి**





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా మండల ప్రజలకు నాయకులకు ముస్లిం సోదరులకు రంజాన్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు వైసిపి మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ బుజ్జి(సర్పంచ్), మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు పఠాన్ మహబూబ్ అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లిం సోదరులు కుటుంబసభ్యుల ఆనందోత్సాహాల మధ్య రంజాన్ పండుగను జరుపుకోవాలన్నారు. అదేవిధంగా అల్లా ఆశీస్సులు పొందాలని కోరుకుంటూ మండల ప్రజలకు ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు షేక్ బుజ్జి, పఠాన్ మహబూబ్ అన్నారు.

## భజన బృందానికి నూతన వస్త్రాలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం నరాలశెట్టివారిపాలెంలో ఉన్న రామాలయం గుడిలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు బండ్రెడ్డి రజని బాపట్ల ప్రజలకు తెలియచేసి భజన బృందానికి పండుగ సందర్భంగా పండు తాంబూలంతో చీర జాకెట్ అందచేసి ఉగాది పచ్చడి యొక్క ప్రాముఖ్యత వివరించారు.

## ఏప్రిల్ 3 న మండల సర్వసభ్య సమావేశం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండల ప్రజాపరిషత్ సర్వ సభ్య సమావేశం ఏప్రియల్ 3 న ఎంపీపీ యారం వనజ అధ్యక్షతన సమావేశపు హాలులో సమావేశం జరుగుతుందని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు తెలియజేసారు. ఈ సమావేశంకు అన్ని గ్రామాల ఎంపీటీసీలు, జడ్పీటీసీ, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచ్ లు,పంచాయతీ కార్యద ర్శులు, మండల స్థాయి అధికారులు విధిగా పాల్గొనాలన్నారు.

# వరికుప్ప దగ్ధం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి: శంకర్‌రెడ్డి

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలం లోని కోమలి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు కలకోట కిషోర్ రెడ్డి వరి కుప్పను దగ్ధం చేయడం హేయమైన చర్య అని తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్చార్జి మోదుగుల శంకర్ రెడ్డి అన్నారు. అగ్నికి ఆహుతి అయిన వరి కుప్పను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కలకోట కిషోర్ రెడ్డి పై రాజకీయ కక్షతోనే ఈ విధమైన దుశ్చర్యకు పాల్పడినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వంలో కూడా ఈ విధంగా జరగడం ఏమిటని ప్రశ్నించారు తెలుగుదేశం పార్టీ నాయకులకే రక్షణ లేకుండా పోతుందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో కొందరు చేరి మేకతోలు కప్పుకున్న తోడేళ్ల వలె వ్యవహరిస్తూ తన అనుచరులతో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా కూటమి నాయకులు గ్రామాల్లో అసలు ఏం



జరుగుతుంది అనే విషయాలపై పరిశీలించి రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులకు అండగా ఉండాలని తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీలో అంకితభావంతో పనిచేస్తున్న కిషోర్ రెడ్డి లాంటి వారికే ఈ విధంగా జరిగితే సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఈ విషయంపై పోలీసులకు వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. క్షుణ్ణంగా విచారించి దోషుల పై కఠిన చర్యలు తీసుకోవాలని శంకర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# అమ్మవారి ఆలయంలో పంచాంగ శ్రవణం

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలం లోని చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బగలాముఖి అమ్మవారి ఆలయంలో విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి జి నరసింహమూర్తి ఆధ్వర్యంలో శ్రీ అమ్మవారికి విశ్వనాయకి గా అలంకారం జరిపించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తుల చేత జరిపించారు. ప్రవచనానికి విచ్చేసిన పెనుమర్తి గౌతమ్ కుమార్ శర్మ చే పంచాంగ శ్రవణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అనేక మంది భక్తజనులు హాజరై అమ్మవారి సన్నిధిలో పంచాంగ శ్రవణం విన్నారు ముందుగా గణపతి పూజ సరస్వతీ పూజ జరిపి పంచాంగ పుస్తక ఉభయ దాతలు తెల్లబాటి శ్రీనివాసరావు కనకదుర్గ దంపతులు, సనకా రఘు వంశీ గాయత్రీ దంపతులచే పూజా కార్యక్రమాలు జరిగాయి. పంచాంగ శ్రవణ కార్యక్రమంలో ఈ సంవత్సరం రాష్ట్రము అన్ని విధాల అభివృద్ధిగా ఉంటుందని సస్యశ్యామలంగా పాడిపంటలు సమృద్ధిగా ఉన్నాయని వర్షాలు



సకాలంలో కురుస్తాయని విద్యార్థులు ఉన్నత విద్యలో రాణిస్తారని ఉద్యోగస్తులకు ఉన్నత స్థాయి స్థానాలు కలుగుతాయని ప్రవచనములో తెలియపరిచారు. పంచాంగ పుస్తక దాతలకు వేద ఆశీర్వచనము జరిపించి అమ్మవారి జ్ఞాపకతో సత్కరించి వేద పండితులు శ్రీరామ శర్మ, గౌతమ శర్మ లను దేవస్థానం తరపున సత్కరించి వచ్చిన భక్తులకు పంచాంగము ,లడ్డు ప్రసాదము ,అన్న ప్రసాదములు వితరణ చేశారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

వెల్లిగండ్ల, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గంలోని ముస్లిం సోదరులకు కనిగిరి నియోజకవర్గ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు డార్క్ డీల్ నిర్మాత కసునూరి మౌలాలి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అమరావతి గ్రౌండ్లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయటం నియోజకవర్గంలోని ముస్లిం సోదరుల అందరి తరపున వారికి ప్రత్యేకించి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నామని వారన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పవిత్ర



రంజాన్ మాసంలో నెల రోజులు పాటు భక్తి శ్రద్దలతో కఠోర ఉపవాసాలు ఉండడం విశేషమన్నారు. మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గం ఆధ్యాత్మికత, మత సామరస్యం, సోదరభావం, దాన గుణం కలిగి పవిత్ర రంజాన్ పండుగను ఆనందోత్సవాలతో జరుపుకోవాలని అల్లా దీవెనలు ప్రతి ఒక్కరికి ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# శ్రీరామనవమి వసంత నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభం





ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని సీతారా మపురం మామిడిపాలెం కొండ మీద ఉన్నటువంటి శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానంలో శ్రీరామనవమి పండుగ వసంత నవరాత్రుల ఉత్సవాలు ఉగాది పర్వదినం నుండి శ్రీరామనవమి వరకు రెండు కిలోమీటర్ల విద్యుత్ దీపాలంకరణతో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి . తొలిరోజు కార్యక్రమంగా ఉగాది పంచాంగ శ్రవణం డాక్టర్ రామచంద్రుని రమేష్ కృష్ణచే పంచాంగ శ్రవణం, సుందరకాండ పారాయణం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీ సీతారామస్వామి దేవాలయ సేవా సమితి ప్రధాన కార్యదర్శి మద్దులూరి శ్రీనివాసులు, అధ్యక్షులు మొగిలి ఆనందరావు, ఉపాధ్యక్షులు సంతవేలూరు కోటేశ్వరరావు, దన్నారపు మస్తాన్రావు, గుర్రం వెంకటరావు కార్యవర్గ అధ్యక్షులు ముసునూరి కోటేశ్వరరావు, తోట రవి నాయుడు, ఏనుగుల సురేష్ బాబు, పల్లెబోయిన మధు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# పురోహిత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా వంశీకృష్ణ

కనిగిరి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య పురోహిత రాష్ట్ర కార్యదర్శిగా కనిగిరి పట్టణానికి చెందిన తిమ్మరాజు వంశీ కృష్ణ నియమితులయ్యారు. ఈమేరకు ఏపి బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కోనూరు సతీష్



శర్మ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్‌కె మనోహర్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. తనను పురోహిత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించడం పట్ల వంశీ కృష్ణ రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు.



## ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా

కర్లపాలెం, మేజర్‌న్యూస్: గత 18 సంవత్సరాల నుంచి ముస్లిం పేద కుటుంబాలకు రంజాన్ తోఫా అందిస్తున్నామని మాజీ గన్నవరం ఎయిర్ పోర్ట్ మెంబర్ ఎండి మహమ్మద్ బేగ్ అన్నారు.కర్లపాలెం బస్ స్టాండ్ వెనుక వైపు బేగ్ కాంప్లెక్స్ లో తల్లిదండ్రులు హతావుల్లా బాషా బేగ్ జ్ఞాపకార్థం రంజాన్ పురస్కరించుకుని ఇమామ్, మౌజాన్ లతో పాటు 100 పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ దావుద్దీన్ బేగ్, మాజీ సైనికులు షేక్ ఇబ్రహీం, కలాసి బాబు,షేక్ గౌస్ బాష ,సయ్యద్ సుభాని ,దిలీప్ ఖాన్ ,షేక్ సుల్తాన్ ,షేక్ సైదా తదితరులు పాల్గొన్నారు

## శ్రీ విశ్వావసులో అందరూ బాగుండాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో రైతులు,జవానులు, ప్రజాప్రతినిధులందరు సుఖ సంతోషాల తో ఉండాలని బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు పరిమి రామకృష్ణ సాయి అన్నారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు,యార్లగడ్డ లక్ష్మీ నారాయణ తదితరులకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలతో, పాడి పంటలతో తులతుగాలని పరమేశ్వరుని అనుగ్రహం వల్ల అందరూ బాగుండాలని కోరుకొంటున్నట్లు రామకృష్ణ సాయిబాబు తెలిపారు.

## నిరుపేద యానాదులకు దుపట్లు పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం గమేక్షన్ మిల్లు పక్కన నివసిస్తున్న నిరుపేద యానాదులకు తిరువిధులా యానాది ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా యానాది ప్రజలకు తిరుపతయ్య వర్ధంతి సందర్భంగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది తిరువీధుల శంకరప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తిరుపతయ్య వర్ధంతిని పురస్కరించుకుని పేదలకు సేవా కార్యక్రమం చేస్తూ ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కరిముల్లా, సిర్ధదా దాసస్వామి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో భక్తులు పూజలు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఊల్లగల్లు గ్రామంలో గల శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ విశ్వవసు నామ ఉగాది సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సహస్ర నామ అర్చన, అభిషేకాలను అర్చకులు నరసింహ శర్మ నిర్వహించారు. అనంతరం దేవాలయంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. భక్తులు పొంగళ్ళు పెట్టి స్వామి వారికి న్యేవేద్యం చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. ఉగాది సందర్భంగా దేవాలయంను విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలకరించారు.



## పాస్టర్ ప్రవీణ్‌కు నివాళులు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం ఐలాండ్ సెంటర్లో కర్లపాలెం మండల క్రైస్తవ సమాజం ఆధ్వర్యంలో క్రైస్తవులు మానవహారంగా నిలుచుని పాస్టర్ ప్రవీణ్ పగడాలకు అశ్రునివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ కాంస్య విగ్రహానికి నివాళులర్పించి అక్కడ పాస్టర్లు, క్రైస్తవులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని దాస్ నగర్ నుంచి ఐలాండ్ సెంటర్ వరకు శాంతి యుతంగా ర్యాలీ నిర్వహించారు.

## మండలంలో ఘనంగా ఉగాది పండుగ

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని గ్రామాలలో ఉగాది పర్వదినాన్ని ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మండల పరిధిలోని వెలిగండ్ల కాశీనాయ ఆశ్రమ నందు రామగోపాలపురం శిరిడి సాయిబాబా మందిరము, కంకణపాడు శివాలయము, గుడిపాటిపల్లి లక్ష్మీనరసింహ దేవస్థానం, పగలూరు సాయిబాబా మందిరం నందు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా మండలం రైతులు తెలుగు వారి నూతన సంవత్సరము పర్వదినాన్ని వేడుక జరుపుకున్నారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో ఉన్న రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పూర్వ విద్యార్థుల సమావేశం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల బోర్డు మున్సిపల్ హైస్కూల్ పూర్వ విద్యార్థిని విద్యార్థుల కార్యవర్గ శాశ్వత కమిటీ సభ్యులు, పూర్వ విద్యార్థుల సమావేశం మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో అధ్యక్షులు విన్నకోట సత్య ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. 75,76 సంవత్సరాల పూర్వ విద్యార్థుల వార్షికోత్సవ సభ ఆహ్వాన పత్రిక తుది రూపం ఖరారు చేశారు. సన్మాన గ్రహీతలు, ముఖ్య అతిథుల పేర్లు ఖరారు చేశారు. తదుపరి 03.04.2025 న తదుపరి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పూర్వ విద్యార్థుల సంఘం గౌరవ అధ్యక్షులు పర్వత రెడ్డి భాస్కరరావు, కార్యదర్శి కొలగాని సత్యనారాయణ, తోట రామాంజనేయులు, కే సీతారాం కుమార్, సుంకర శేషగిరి, డాక్టర్ పిసి సాయిబాబు, ఎస్ బి వి తిలక్, గంటా శంకర్రావు, ఇనుపగోళ్ళ రంగారావు, ఖాజా ఖాన్, పేరం వెంకటేశ్వర్లు, కత్తి శ్రీనివాసరావు, బెండపూడి శ్రీరామచంద్రమూర్తి, చిలకమర్తి శ్రీరామ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెదేపా ఆవిర్భావ దినోత్సవం



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం మండలంలోని చందోలులో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి తెలుగుదేశం పార్టీ జెండాను టీడీపీ మండల కన్వీనర్ అఫ్జల్, టీడీపీ యువ నాయకులు నిజాం, బాపట్ల పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షుడు ఖాసిం ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రహీం, సలీమ్, మీరా, రాము, సాగర్,టీడీపీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు బందోబస్తు: ఎస్పీ





బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు పేదల సేవలో కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఏప్రిల్ 1న బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలం పెద్దగంజాం పంచాయతీ పరిధిలోని కొత్తగొల్లపాలెం గ్రామానికి విచ్చేయచున్న నేపథ్యంలో ఆదివారం అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ నిర్వహించి ముందస్తు భద్రత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వెంకట మురళి, ఏస్.ఏస్.జీ, ఇతర విభాగాల అధికారులతో కలిసి జిల్లా ఎస్పీ తుషార్ డూడి పరిశీలించారు. దీనిలో భాగంగా అధికారులు ముఖ్యమంత్రి హెలికాప్టరు దిగేందుకు నిర్ణయించిన హెలిప్యాడ్ ప్రాంతాన్ని, అక్కడ జరుగుతున్న భద్రత ఏర్పాట్లు పరిశీలించి మిగిలిన ఏర్పాట్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ కి సంబంధించిన రూట్ మ్యాప్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. హెలిప్యాడ్ నిర్మాణం చుట్టూ బారికేడ్లు ఏర్పాట్లు, సభా వేదిక ఏర్పాటు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించే ప్రదేశం, సభా ప్రాంగణం లోపలకి ప్రజలు, కార్యకర్తలు వచ్చే/పోయే మార్గములు, పెన్షన్ల పంపిణీ లబ్ధిదారుల గృహాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించు దేవాలయం



తదితర ప్రదేశాలలో పోలీస్ బందోబస్తు, భద్రత ఏర్పాట్లను సమీక్షించి అధికారులకు పలు సూచనలు తెలియచేసినారు. బారికేడ్లు పటిష్టంగా ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అనుసంధానంగా కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, వాహనాల పార్కింగ్ కు, అదేవిధంగా ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, ఎస్.ఎస్.జి విభాగం అడిషనల్ ఎస్పీ కృష్ణారావు, చీరాల డిఎస్పి మోయిన్, ట్రైనీ డీఎస్పీ రావూరి అభిషేక్, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు

## ఉపాధి'కి మొదటి త్రైమాసిక పంచ ప్రాధాన్యా పనులు: ఏవి లక్ష్మి



బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశాల మేరకు మొదటి త్రైమాసికం ఏప్రియల్ 2025 నుండి జూన్ 2025 వరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము ద్వారా పంచ ప్రాధాన్యాలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు డ్వామా పిడి ఆళ్ళ విజయలక్ష్మి. పంచ ప్రాధాన్యాలు ఇలా ఉన్నాయి. పశువులకు నీటి తొట్లు: పశువులకు నీటి తొట్టి పనులను నీటి వసతి ఉన్న ప్రదేశంలోనిర్మించడం. పశువుల రాకపోకలకు, మంద (గుంపు) గా చేరుటకు అనువుగా ఉన్న ప్రదేశములో ఈ నీటి తొట్టి లను నిర్మించడం. పశువులకు నీటి తొట్టి పనులను ఏప్రిల్ 1 వ తేదీన ప్రారంభించి ఏప్రిల్ 10 వ తేదీ లోగా పూర్తి చేయాలి. సేద్యపు నీటి కుంటలు : జిల్లా / మండలము లోని సేద్యపు నీటి కుంటలను లక్ష్యం మేరకు పూర్తి చేయవలెను. పంట కాలువలను పునరుద్ధరించడం: పంట కాలు వ/సీడర్/సప్లయ్ ఛానల్ పనులకు సంబంధించి అవసరాన్ని బట్టి పనులు చేయించడం.కూలీలకు పూర్తి దినసరి వేతనం నకు రు. 300/- కు తగినట్లు మార్కింగ్ ఇచ్చి పనిచేయించడం. చెరువుల కుంటలను సమ గ్రంగా అభివృద్ధి పరుచుట: విస్తృత స్థాయిలో కూలీలకు పని కల్పిం చడం.ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ప్రకటించిన దినసరి వేతన రేటు రూ.300/, దినసరి వేతనం రూ.300/-: రూ.300/- దినసరి వేతనం గా పొందడానికి ఆయా పనులకు సంబంధించిన ఖచ్చితమైన మార్కవుట్ ఇచ్చి పని చేయునట్లు మేట్లు శ్రద్ధ వహించాలి. ఈ ప్రాధాన్యాలు పాటిస్తూ ప్రతి శుక్రవారం రోజ్ గార్ దివస్ సందర్భంగా కూలీలకు ఆయా పనులకు సంబంధించిన మార్కవుట్ పై దినసరి వేతనం పైన ఎప్పటి కప్పుడు ఖచ్చితమైన అవగాహన కల్పించడం. అందరూ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ఉపాధి హామీ క్షేత్ర సిబ్బంది అందరూ పై అంశములను ఈ త్రైమాసికంలోనే పూర్తి చేయాలన్నారు.

## శ్రావణ్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలని డీఎస్పీకి వినతి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల సోషల్ మీడియాలో క్రైస్తవులను కించపరిచేలా మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతూ పోస్టులు పెడుతున్న శ్రావణ కుమార్ ను శిక్షించాలి అని బాపట్ల జిల్లా జై భీమ్ జర్నలిస్టు అసోసియేషన్ డిమాండ్ చేసింది.బాపట్ల మండలం కొండుబోట్లవారి పాలెం కు చెందిన శ్రావణ్ కుమార్ సోషల్ మీడియా లో మతాలను రెచ్చగొడుతూ పోస్టులు పెడుతున్నాడని ,ప్రశాంత వాతావరణం లో ఉండే బాపట్లలో ఇతర మతాలను రెచ్చగొట్టేలా దుశ్చర్యలకు పాల్పడుతున్న శ్రవణ్ కుమార్ పై చర్యలు తీసుకోవాలని శనివారం బాపట్ల డిఎస్పి రామాంజనేయులు కి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా బాపట్ల జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు జంగా జ్యోతి ప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన పాస్టర్ ప్రవీణ్ మృతిపై క్రైస్తవుల మనోభావాలు కించపరిచేలా సోషల్ మీడియాలో బాపట్ల జిల్లాలోని కొండుబోట్లవారిపాలెం గ్రామానికి చెందిన శ్రావణ కూమార్ అనే వ్యక్తి పాస్టర్ ప్రవీణ్ మరణించిన పాస్టర్ ప్రవీణ్ మద్యం సేవించి వాహనం నడుపుతూ మరణించాడని అతనికి ఎవ్వరూ కూడా మద్దతుగా నిలబడకూడదని యావత్తు క్రైస్తవ సమాజాన్ని పాస్టర్లు కించపరిచేలా సోషల్ మీడియాలో ఓ మొబైల్ నెంబర్ నుండి ఆంధ్ర వార్తలు అనే వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశాడనీ తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి,రాష్ట్ర హోం మంత్రి సైతం ప్రవీణ్ మరణంపై సమగ్ర విచారణకు ఆదేశిస్తూ ఈ విషయంపై గ్రూపులో ఎవ్వరూ కూడా రెచ్చగొట్టే విధంగా పోస్ట్ చెయ్యకూడదు అని ప్రజల్ని కోరడం జరిగింది తెలిపారు. అయినప్పటికీ సదరు వ్యక్తి కులాలు మతాల మధ్యలో విదేశాలు రెచ్చగొట్టే ప్రమాదం ఉంది ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నాడని అన్నారు. ఇతని పై దేశ ద్రోహం,మతోన్మాదం క్రింద కేసు నమోదు చేయాలనీ డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా జై భీమ్ జర్నలిస్టు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జంగం దాసు,ఉపాధ్యక్షులు బడుగు భరత్,గౌరవ అధ్యక్షులు చేగూడి మరియదాసు,సీనియర్ జర్నలిస్టు కాగిత ప్రశాంత్,బడుగు కృష్ణ,కాగిత కోటేశ్వరరావు,శీలం సాగర్, కత్తి రాజు,కుమ్మరి కుంట రవికుమార్,దండమూడి దాసు,కోండ్రు సురేష్,షాలెం రాజు కాగిత స్టాలిన్, రాజా అంబేద్కర్ సువర్ణ ,ఆనంద్ బాబు,బిజిలి తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో ఉగాది వేడుకలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: తెలుగింటి సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పడుతూ ఇంటింటా ఆనందాన్ని మోసుకుంటూ వచ్చిన శ్రీ విశ్వావసు నామ నూతన సంవత్సరమును మండల వ్యాప్తంగా ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. సంపూర్ణ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని కోరుకుంటూ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు ఒకరికొకరు తెలుపుకున్నారు. ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయాన్నే షడ్రుచులతో ఉగాది పచ్చడిని ఆస్వాదీస్తూ స్వీకరించారు. స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం లో దేవస్థానం అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో వాస్తు పండిట్ వంగర చలమయ్య సిద్ధాంతి మరియు పాతూరి కాంతారామశర్మలు పంచాంగ శ్రవణం చేశారు.శ్రీ భ్రమరాంభ మల్లేశ్వర స్వామివారి ఆలయం,శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయాల్లో యాజ్ఞకులు పంచాగ పఠనం చేశారు.ఈ ఏడాది వృత్తి వ్యాపార, వ్యవసాయ రంగాల్లో ఎటువంటి పురోగతి ఉంటుంది, ఆదాయ వ్యయాలు వంటి విషయాలు ప్రజలు తెలుసుకునేందుకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## నమాజ్ కార్యక్రమంలో డాక్టర్ లలిత్ సాగర్



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి లో జరిగే నమాజ్ కార్యక్రమం లో టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొనున్నారు.రంజాన్ పండుగ సందర్భంగాదర్శి పట్టణం, కురిచేడు రోడ్ లోని ఈద్గా మైదానం వద్ద జరిగే నమాజ్ కార్యక్రమం లో టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొంటారు. ఈ సందర్భంగా ముస్లిం, మైనార్టీ నాయకులకు, సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు ను డాక్టర్ లలిత్ సాగర్ తెలియ చేశారు.

## శ్రీ చెన్నకేశవ స్వామిలి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఈరోజు ఉగాది పండుగను పురస్కరించుకొని జరుగుమల్లి మండలం కె.బిట్రగుంట గ్రామంలో జరుగుతున్న ఉగాది ఉత్సవాల లో భాగంగా లిశ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి, శ్రీ చెన్నకేశవ స్వామిలి దేవస్థానం నందు ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ లిశ్రీ దామచర్ల సత్యలి గారు మరియు ఒంగోలు తెలుగు రైతు ఉపాధ్యక్షుడు పోటు పెద బాబు గారు ,మండల పార్టీ అధ్యక్షులు పోకూరి రవీంద్ర బాబు గారు, గ్రామ నాయకులు , కార్యకర్తలు.



# క్రైస్తవ సమాజంలోని అనుమానాలు నివృత్తి చేయండి




## ప్రవీణ్ పగడాల మృతిని నిరసిస్తూ క్రైస్తవుల భారీ శాంతి ర్యాలీ

చీరాల, మేజర్‌న్యూస్: క్రైస్తవ మత బోధకుడు ప్రవీణ్ పగడాల మృతిపై క్రైస్తవ సమాజంలోని ప్రజలకు పలు అనుమానాలు ఉన్నాయని ప్రభుత్వం చిత్తశుద్ధితో నిస్వార్థంగా విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని పలువురు క్రైస్తవ సంఘ నాయకులు అన్నారు. ఆదివారం క్రైస్తవ మత బోధకుడు ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతిలో నిజాలు తేల్చాలని కోరుతూ చీరాల ప్రాంత క్రైస్తవులు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ పరులకు హాని చేయని క్రైస్తవులపై సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న దాడులను ప్రభుత్వం అరికట్టలన్నారు. రాజ్యాంగం దేశ పౌరులకు కల్పించిన హక్కులను కాలరాస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. క్రైస్తవ మత బోధకుడు ప్రవీణ్ పగడాల మృతిపై క్రైస్తవ సమాజంలోని ప్రజలకు పలు అనుమానాలు ఉన్నాయని ప్రభుత్వం చిత్తశుద్ధితో నిస్వార్థంగా విచారణ జరిపి వాస్తవాలను వెలికి తియ్యాలని అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛ హక్కును దుర్వినియోగం చేస్తూ ఉద్రిక్తతలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దేశంలో క్రైస్తవ్యనికి ఆటుపోట్లు కొత్తేమీ కాదని ఒక ప్రవీణ్ మరణిస్తే వేలమంది క్రైస్తవ బోధకులు పుట్టుకొస్తారని అన్నారు. ముందుగా సెయింట్ మార్క్స్ లూథరన్ చర్చి వద్ద నుంచి బయల్దేరిన శాంతి ర్యాలీ మజీద్ సెంటర్,నెహ్రూ కూరగాయల మార్కెట్ మీదుగా గర్ల్స్ హైస్కూల్ మీదుగా అంబేద్కర్ సర్కిల్ గడియార స్తంభం సెంటర్ వద్ద కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ మార్క్స్ లూథరన్ చర్చి సంఘ కాపరులు రెవరెండ్ పిల్లి దేవదాసు, పోపూరి నాని బాబు, అనిల్ ప్రభు, పాస్టర్ రాజేష్, చర్చి చైర్మన్ డేట అశోక్ కుమార్, దేట దివాకర్, యాంత్ర పాటి సంగీతరావు, మార్పు గ్రెగొరీ, మల్లెల బుల్లిబాబు, బోనిగల పేతురు బాబు, పట్టెం డేవిడ్ రాజు, మార్పు దినరాజు, వేల సంఖ్యలో క్రైస్తవ సోదరులు సోదరీమణులు పాల్గొన్నారు.

# శ్రీగిరిలో సాంప్రదాయబద్దంగా ఉగాది వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం శ్రీ విశ్వావసు నామ సంవత్సర తెలుగు ఉగాది పర్వదినాన్ని శాస్త్రోక్తంగా సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తెల్లవారుజామునుండే శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి తరలి వచ్చారు. కార్యక్రమంలో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి దేవస్థానం అర్చకులు వేద పండితులు సువర్ణ అష్ట దళ పద్మ పాదార్చనను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం ప్రముఖ వేద పురోహితులు మఠంపల్లి దక్షిణామూర్తి శాస్త్రి పంచాంగ శ్రావణం చేశారు. శ్రీవారి ఆస్థానం కార్యక్రమాన్ని నేత్ర పర్వంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారితోపాటు ఆలూరు జై శంకర్ తదితరులు పర్యవేక్షించారు. భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# రంజాన్ శుభాకాంక్షలు: బడేనాయబ్ రసూల్, వలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పవిత్ర రంజాన్ నెల ప్రారంభం నుండి ఉపవాసం చేసి నేడు రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు మండల ప్రజలకు రంజాన్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన మండల టిడిపి సీనియర్ నాయకులు షేక్ బడేనాయబ్ రసూల్ (చంద్రపూర్, మహారాష్ట్ర)ఆర్.కె.వలి అన్నారు. ఈసందర్భంగా బడేనాయబ్ రసూల్, వలి మాట్లాడుతూ ముస్లింలు అత్యంత పవిత్రం గా భావించి నెలరోజులపాటు ఉపవాసాలు చేసి రంజాన్ పండుగను విజయవంతంగా కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటూ మండల ప్రజలకు, ముస్లిం సోదరులకు రంజాన్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు అదేవిధంగా అన్నివర్గాల ప్రజలకు అల్లా దీవెనలు అందిం చాలని కోరుకుంటున్నట్లు షేక్ బడేనాయబ్ రసూల్, ఆర్.కె.వలి అన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయం



దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని వీరేపల్లి గ్రామనికి చెందిన టిడిపి కార్యకర్త తోట శివప్రసాద్ ఇటీవల రోడ్డు ప్రమాదనికి గురే సర్జరీ చేయించుకున్నాడు. విషయం తెలుసుకొన్న దొనకొండ మండల టిడిపి నాయకులు వీరపనేని వెంకన్న చౌదరి దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మీ యువ నాయకులు కడియాల లలిత్ సాగర్ ఆదేశాల మేరకు ప్రసాద్‌ను పరామర్శించి వైద్య ఖర్చులు నిమిత్తం 15వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి కష్ట కాలంలో పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కామేపల్లి చెంచయ్య బత్తుల గాలయ్య, వల్లపనేని ఆదినారాయణ, దుగ్గెంపూడి కోటేశ్వరరావు, తాంత్ర వెంకటేశ్వర్లు, విప్పర్ల శేషు, బోయపాటి సుబ్బయ్య, వైకె చౌదరి, సత్యానందం, వల్లపునేని సుబ్బారావు, యాగంటి పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలులో రాజీవ్‌గాంధీ విగ్రహం తొలగింపు దారుణం: షేక్ సైదా

## మే 21లోపు ప్రభుత్వ ఖర్చుతో కొత్త కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

## నగర కమిషనర్‌కు కాంగ్రెస్ నేతలు వినతి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మార్చి 29వ తారీకు ఒంగోలు పట్టణంలోని క్లోపేట వద్ద ఉన్న భారతమాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని మున్సిపల్ అధికారులు కాంగ్రెస్ పార్టీ వారికి ముందస్తు సమాచారం ఇవ్వకుండా రోడ్డుకు అడ్డంగా ఉందని, యాక్సిడెంట్‌లు జరుగుతున్నాయని, డివైడర్స్ ఏర్పాటు చేయాలని సాకుతో జెసిబిలతో కూల్చివేయడం దారుణమని ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా అన్నారు. నగర కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. క్లోపేట లోని రాజీవ్ గాంధీ విగ్రహం ప్రయాణికులకు వాహనదారులకు ఇబ్బందికరంగా ఉండి ఉంటే గనక కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలియజేసినట్లయితే మేమే ముందుకు వచ్చి ప్రజలకు ఇబ్బంది కలగకుండా సహకరించే వాళ్ళమని షేక్ సైదా తెలియజేశారు. మే 21వ తేదీ రాజీవ్ గాంధీ వర్ధంతి లోపు ప్రజలకు గాని వాహనదారులకు గాని ఇబ్బంది లేకుండా ఉండేటువంటి ప్రదేశంలో రాజీవ్ గాంధీ కాంశ్య విగ్రహాన్ని ప్రభుత్వ ఖర్చుతో తిరిగి ఏర్పాటు చేయాలి, లేనిపక్షంలో పిసిసి అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నటువంటి తెలంగాణ కర్ణాటక తమిళనాడు నుండి ముఖ్యమంత్రిలు జాతీయ నాయకులతో కలిసి ఒంగోలులో భారీ నిరసన కార్యక్రమం చేపడతామని షేక్ సైదా తెలియజేశారు. నగర కమిషనర్‌ను కలిసిన వారిలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, నగర అధ్యక్షురాలు దాసరి నాగలక్ష్మీ, ప్రకాశం జిల్లా లీగల్సేల్ అధ్యక్షులు సుదర్శి రవి, ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు రసూల్, మాజీ ఎంపీటీసీ బొడ్డు సతీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పైనం మధు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా ఉగాది వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విశ్వావసు నామ సంవత్సరం తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ పర్వదిన వేడుకలను ఆదివారం మండలంలో అన్ని గ్రామాల్లో ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇండ్లముందు రంగుల ముగ్గులు వేసి నూతన వస్త్రాలు ధరించి ఉగాది పచ్చడి తయారుచేసుకుని ఆయా గ్రామాల్లో దేవస్థానంలకు వెళ్లి పూజలుచేసి ఉగాది పచ్చడి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన సిఎస్‌పురంలోని శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో ఉగాది పండుగ సందర్భంగా దేవస్థానం ఆవరణను అలంకరణ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం శ్రీ కామాక్షి అమ్మవారికి చంద్రమౌళీశ్వరస్వామికి దేవస్థానం అర్చకులు శ్రీకృష్ణశర్మ పంచామృత ఫలాభిషేకం పూజలు నిర్వహించి అనంతరం స్వామివారిని అమ్మవారిని పట్టువస్త్రాలు, పూలమాలలతో అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఉగాది పర్వదినం సందర్భంగా షడ్రుచులు సంగమం ఉగాది పచ్చడి,నైవేద్యం శ్రీకామాక్షి అమ్మవారికి చంద్రమౌళీశ్వరస్వామికి సమర్పించి పూజలుచేసి కర్పూరహారతులు ఇచ్చి భక్తులకు ఉగాది పచ్చడి అందజేశారు. ఉగాది సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఆప్కో చేనేత వస్త్రాలపై 30శాతం ప్రత్యేక తగ్గింపు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఉగాది, రంజాన్ పండుగలను పురస్కరించుకొని అన్ని రకాల ఆప్కో చేనేత వస్త్రాలపై 30శాతం ప్రత్యేక తగ్గింపును అమలు చేయుచున్నారన్నారు. కొన్ని రకాల చేనేత వస్త్రాలపై 50శాతం వరకు తగ్గింపు ఇవ్వబడుతుందన్నారు. జిల్లా ప్రజలందరూ తమకు సమీపంలో గల ఆప్కో విక్రయశాలను సందర్శించి వెంకటగిరి, మాధవరం, రాజమండ్రి, బందరు, చీరాల, ఉప్పాడ చీరలు, ధోవతులు, దుప్పట్లు, లుంగీలు, షర్టింగ్, టవల్స్ తదితర చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి చేనేత పరిశ్రమలను ప్రోత్సహించాలని షోరూం మేనేజర్ పి.వరూధిని తెలిపారు.